1 YEAR HAPPY WORK ANNIVERSARY...
షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
సంపుటి : 2 సంచిక : 11 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 22 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 11 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 22 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డుల ఎత్తివేత

- 20.4 కోట్ల రేషన్ కార్డుల డిజిటలీకరణ పూర్తి
- 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డుల ఏరివేత: కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ
- ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా దేశంలో మొత్తంగా 80.60 కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం
- దేశవ్యాప్తంగా 5.33 లక్షల చౌక ధరల దుకాణాలకు ఈపోస్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి



## పాక్‌లో ప్రయాణికుల వాహనాలపై ఉగ్రవాదుల కాల్పులు



- 50 మంది మృతి, 20 మంది గాయాలు
- బాధితుల్లో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే
- ప్రయాణికులతో వెళ్తున్న వాహనాలను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు.



## తిరుమల కాటేజీలకు
# పేర్లు మార్పు

- ఆధ్యాత్మిక ఉట్టిపడేలా పేర్లను ఎంపిక చేసుకోవాలని దాతలకు పిలుపు
- తిరుమలను ప్రణాళికాబద్ధమైన మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం
- టీటీడీ పరిపాలనా భవనంలో ఈవో ప్రెస్ మీట్
- తిరుమలలో పటిష్ట మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు

**తిరుమల**

తిరుమలను పక్కా ప్రణాళికతో మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవో జె. శ్యామలరావు తెలిపారు. గురువారం సాయంత్రం తిరుపతిలోని పరిపాలన భవనం మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ధార్మిక కేంద్రం తిరుమలలో మరింత పటిష్ట మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికలు - మిగతా3లో

# ఏపీలో ఎన్టీపీసీ భారీ పెట్టుబడులు

- రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పునరుత్పాదక రంగంలో ప్రాజెక్టులు
- రూ.1,87,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధం
- వచ్చే 25 ఏళ్లలో రాష్ట్రానికి రూ. 20,620 కోట్ల ఆదాయం
- 1 లక్షా 6 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ఎన్జీఈఎల్ – ఎన్ఆర్ఈడీసీఏపీ మధ్య కుదిరిన ఒప్పందం
- ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో సత్ఫలితాలు



**అమరావతి**

రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగానికి మహర్దశ ప్రారంభమైంది. మహారత్నలో ఒక్కటైన ఎన్టీపీసీ సంస్థ తన 'ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్' ఆధ్వర్యాన ఈ రంగంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు గురువారం ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఈడీసీఏపీ) – ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎన్జీఈఎల్) మధ్య ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం అమలులోకి రావడం ద్వారా రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు నెలకొల్పేందుకు రూ. 1,87,000 - మిగతా3లో



## అదానీ, మోదీ
## ఇద్దరూ ఒక్కటే

- అదానీని అరెస్ట్ చేయాల్సిందే
- 'సెకీ ఒప్పందాల్లో జరిగిన అవినీతిని బయట పెట్టాలి
- అదానీని అరెస్ట్ చేసి విచారిస్తే సెకీ అక్రమాలు వెలుగులోకి వస్తాయి
- అదానీ విద్యుత్ ఒప్పందాల్లో అవినీతిపై అమెరికా కోర్టులో కేసులు కూడా పెట్టారు.
- భారత, అమెరికా చట్టాలను గౌతం అదానీ ఉల్లంఘించారు
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

## జగన్ మెడకు అదానీ స్కామ్

- సెకీ సంస్థతో ఒప్పందం కుంభకోణంలో ప్రముఖంగా జగన్ సర్కారు పేరు
- వైఎస్సార్సీపీ హయాంలో అధికారులు రూ.1,750 కోట్లు లంచం తీసుకున్నట్లు ఆరోపణలు

**అమరావతి**

వ్యాపారవేత్త గౌతమ్ అదానీపై అమెరికా న్యూయార్క్‌లో అవినీతి కేసు నమోదైంది. భారత్‌లో సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో అదానీ గ్రూప్ లంచాలు ఇచ్చినట్లు అమెరికాలో ఆరోపణలు ఎదుర్కొంటుంది. ఇందులో భాగంగా సెకీ సంస్థతో ఒప్పందం - మిగతా3లో



## ఐటీలో 5 లక్షల ఉద్యోగాలే
# మా టార్గెట్



- ఒకే రాష్ట్రం–ఒకే రాజధాని అనేది కూటమి ప్రభుత్వ నినాదం
- ఐటీ పాలసీపై మంత్రి నారా లోకేష్ కీలక నిర్ణయాలు
- అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు
- విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతామని గతంలోనే హామీ ఇచ్చాం
- దాని కోసమే డేటా సెంటర్ పాలసీని కూడా రూపకల్పన చేశాం
- 'మూడు నెలల్లో టీసీఎస్ సంస్థ క్యాంపస్ ఏర్పాటు చేస్తుంది
- ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్

**అమరావతి**

ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అన్న నినాదం కూటమి ప్రభుత్వానిదని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఆదే సమయంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. విశాఖపట్నాన్ని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతామని గతంలోనే హామీ ఇచ్చామని తెలిపారు. దాని కోసమే డాటా సెంటర్ పాలసీని కూడా రూపకల్పన చేశామని చెప్పారు. ఈరోజు(గురువారం) అసెంబ్లీలో ఐటీ పాలసీపై చర్చ జరిగింది. ఈ సభలో మంత్రి నారా లోకేష్ పలు కీలక విషయాలు వెల్లడించారు.జగన్ ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలకు సంబంధించిన ఒక్క కాన్ఫరెన్స్ కూడా నిర్వహించలేదని చెప్పారు. వైసీపీ హయాంలోని ఐటీ మంత్రి గుడ్డూ–కోడి అంటూ వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. పొరుగు రాష్ట్రాల్లో ఏపీ ఐటీ మంత్రి ఇలా - మిగతా3లో




## మోదీకి
## అరుదైన గౌరవం

- అత్యున్నత పురస్కారాలతో సత్కరించిన డొమెనికా, గయానా
- కొవిడ్ సమయంలో తమ దేశానికి మోదీ అందించిన సహాయ సహకారాలకు గానూ ఈ అవార్డును అందించారు.

## తప్పు చేయాలంటే
# వణికాలి

- సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు
- నేరస్తుల రాజకీయ ముసుగును తొలగిస్తాం
- అసెంబ్లీలో చంద్రబాబు ప్రసంగం
- జగన్ వంటి రాజకీయ నేతను ఇప్పటిదాకా చూడలేదని వ్యాఖ్యలు
- రాజకీయ ముసుగులోని నేరస్తులను వదిలేది లేదు
- గత సర్కారు రాజ్యాంగ విరుద్ధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చింది



**అమరావతి**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు జోరుగా సాగుతున్నాయి. శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, పీడీ యాక్ట్‌తో పాటు పోలీసు వ్యవస్థ బలోపేతం, మహిళా భద్రత గురించి ఆయన ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తప్పు చేసిన వారిని వదలబోమని వార్నింగ్ ఇచ్చారు. గత సర్కారు రాజ్యాంగ విరుద్ధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ - మిగతా3లో

# ఏపీలో ఎన్టీపీసీ భారీ పెట్టుబడులు

-మొదటిపేజీ తరువాయి



కోట్ల పెట్టుబడి ఎన్జీఈఎల్ పెట్టనుంది. దీని ద్వారా దాదాపు రాష్ట్రంలో 1,06,250 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. అలాగే రానున్న 25 సంవత్సరాల కాలంలో దాదాపు రూ.20,620 కోట్ల లబ్ది రాష్ట్రానికి వివిధ రూపాల్లో చేకూరనుంది.

**పునరుత్పాదక విద్యుత్ రంగానిదే భవిష్యత్ : ముఖ్యమంత్రి**

ఈ ఒప్పందం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఈ జాయింట్ వెంచర్ ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామి చేసే క్రమంలో కీలక అడుగు అన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక విద్యుత్ రంగ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. భవిష్యత్ అంతా పునరుత్పాదక విద్యుత్ రంగానిదేనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ఫస్ట్ ఫేజ్ ను 2027 ఏప్రిల్ మే నాటికి పూర్తి చెయ్యాలని సిఎం తెలిపారు.

కాలుష్య రహిత ఇంధన వనరుల ఉత్పత్తికి కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా వచ్చే ఐదేళ్లలో 78.50 గిగావాట్ల సౌరశక్తి, 35 గిగావాట్ల పవన శక్తి, 22 గిగావాట్ల పంప్డ్ స్టోరేజీ, 1.50 ఎంఎంటీపీఏ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఈ లక్ష్యంతో రాష్ట్ర ఇంధన మౌలిక అవసరాలు తీరడమే కాకుండా, రాష్ట్రానికి భారీగా ఆదాయం సమకూరుతుందన్నారు. పునరుత్పాదక ఇంధన రంగం విషయంలో ఎంతో నిబద్ధతతో, ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని, ఈ విషయంలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలుపుతామని అన్నారు.

**ప్రాజెక్టుల రాకతో ప్రాంతాల అభివృద్ధి**

ఎన్జీఈఎల్ - ఎన్ఆర్ఈడీసీఏపీ సంయుక్త భాగస్వామ్యంతో 25 గిగావాట్ల సామర్థ్యం వున్న సౌర, పవన, హైబ్రిడ్ సిస్టమ్‌ల ఇంధన ప్రాజెక్టులు అభివృద్ధి చేయాలని ఎన్టీపీసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇది గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ మిథనాల్ వంటి ఉత్పన్నాలను తగిన పద్ధతుల ద్వారా 0.5 %వీమీూా%(మిలియన్ మెట్రిక్ టన్ పర్ యానం) ఉత్పత్తి చేయడంపై దృష్టి సారిస్తుంది. అదనంగా, రాష్ట్రంలోని అనువైన ప్రదేశాలలో 10 గిగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ హైడ్రో ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. ఈ జాయింట్ వెంచర్‌తో పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు రావడమే కాకుండా, ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాల రూపురేఖలు మారతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.


ఈ ఒప్పందం కార్యక్రమంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఎన్టీపీసి గ్రీన్ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ గురుదీప్ సింగ్, ఎన్జీఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్. సారంగపాణి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ట్రాన్స్ కో, జెన్ కో అధికారులు ఉన్నారు.

# తప్పు చేయాలంటే వణకాలి

-మొదటిపేజీ తరువాయి

తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టంతో మోసాలు, అక్రమాలకు తెరదీశారని ఆరోపించారు. ఈ నల్ల చట్టాన్ని కాల్చి ప్రజల్లో చైతన్యం కల్పించామన్నారు. ఈ యాక్ట్‌లో జ్యుడీషియరీ పవర్ అంతా తీసేశారని తెలిపారు. సివిల్ జడ్జిల అధికారాలను రెవెన్యూ అధికారులకు ఇచ్చారని.. ఎవరినైనా ల్యాండ్ టైట్లింగ్ ఆఫీసర్లుగా పెట్టుకునేలా చట్టాన్ని తెచ్చారని పేర్కొన్నారు. నోటీసు ఇవ్వకుండా భూ యజమాని పేరు మార్చేలా చట్టం తీసుకొచ్చారని.. కింది స్థాయి కోర్టుల్లో ఫిర్యాదులకు తావు లేకుండా నేరుగా హైకోర్టుకు వెళ్లే పరిస్థితి కల్పించారని సీరియస్ అయ్యారు.

వైసీపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఇష్టానుసారం చేయాలనుకుంటే మీ ఆటలు సాగవని హెచ్చరించారు. జగన్ వంటి రాజకీయ నేతను ఇప్పటిదాకా చూడలేదని, రాజకీయ ముసుగులోని నేరస్తులను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. నేరస్తుల రాజకీయ ముసుగు తొలగిస్తామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగుంటేనే పెట్టుబడులు వస్తాయని, పీడీ యాక్ట్ కు కూడా మరింత పదునుపెడుతున్నామని చెప్పారు. శిక్ష కఠినంగా ఉంటేనే భయం ఉంటుందని అన్నారు. ఇసుక, బియ్యం అక్రమ రవాణా చేసినా పీడీ యాక్ట్ కింద కేసులు పెడతామని హెచ్చరించారు. ఇవాళ మళ్లీ హామీ ఇస్తున్నా... రాష్ట్రంలో శాంతిభద్రతలను అమలు చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. "ఇంత చేస్తున్నా నాకు తృప్తి లేదు. ఎందుకంటే... ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎవడో ఒకడు విపరీతమైన ధోరణితో ముందుకు వెళ్లి అరాచకాలకు పాల్పడుతున్నారు. ఏదేమైనా ఈ ప్రభుత్వానికి ఒక దృఢ సంకల్పం ఉంది. ఏపీలో లా అండ్ ఆర్డర్ కుదుటపడే వరకు మా పోరాటం ఆగదు" అంటూ చంద్రబాబు తన ప్రసంగం



ముగించారు.

**శిక్ష తప్పదు**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశామన్నారు చంద్రబాబు. దేశంలో అన్ని రాష్ట్రాలను అధ్యయనం చేసి కొత్త చట్టాన్ని తీసుకొచ్చామన్నారు సీఎం. గ్రామాలు, పట్టణాలు సహా ఎక్కడైనా సరే భూమి కబ్జా చేస్తే ఈ చట్టం వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. కొత్త చట్టం ప్రకారం భూ కబ్జా చేసినా, కబ్జాకు ప్రయత్నించినా, బెదిరించినా శిక్షకు గురవుతారని హెచ్చరించారు. ఎవరైనా కేసు పెడితే భూ కబ్జాదారుడే నిరూపణ చేసుకోవాలని స్పష్టం చేశారు. భూ కబ్జా చేస్తే 10 నుంచి 14 ఏళ్లు జైలు శిక్ష విధించేలా చట్టం తెచ్చామని క్లారిటీ ఇచ్చారు. భూకబ్జా కేసుల విచారణ కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్లను పెడుతున్నామన్నారు చంద్రబాబు. ఎక్కడికక్కడ ప్రత్యేక కోర్టులు పెట్టి 6 నెలల్లో విచారణ పూర్తి చేసి కబ్జాదారులపై శిక్ష విధించేలా చట్టం తీసుకొచ్చామని వివరించారు.

**పీడీ యాక్ట్‌కు పదును**

పీడీ యాక్ట్‌కు పదును పెట్టామన్నారు సీఎం చంద్రబాబు. తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్‌లో స్టడీ చేసి అందులో పలు అంశాలు చేర్చామన్నారు. లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని తెలిపారు. భద్రత లేకపోతే రాష్ట్రానికి టూరిస్టులు రాని పరిస్థితి తలెత్తుతుందని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో పోలీసు వ్యవస్థ గురించి కూడా ముఖ్యమంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొంతమంది సీనియర్ అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తూ పోలీసు వ్యవస్థకు మచ్చ తెచ్చారని మండిపడ్డారు. ఇలాంటి వారిని సస్పెండ్ చేశామని చెప్పుకొచ్చారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టానుసారం ప్రవర్తిస్తే ఎవ్వరినీ ప్రభుత్వం ఉపేక్షించదని వార్నింగ్ ఇచ్చారు.

**ప్రజల కోసం పనిచేయాలి**

పోలీసులు ప్రజాహితం కోసం పనిచేయాలని చంద్రబాబు సూచించారు. పోలీసు వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 6,100 మంది పోలీసు కానిస్టేబుళ్లను నియామకం చేస్తామన్నారు. పోలీసు ఫోర్స్ ఆధునికీకరణ కోసం రూ.61 కోట్లను రిలీజ్ చేశామన్నారు. రూ.99 కోట్లు కేంద్రం నుంచి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. గతంలో సీఎం టూర్లకు ప్రైవేటు వాహనాలను బలవంతంగా కబ్జా చేసి అప్రతిష్ట తెచ్చారని దుయ్యబట్టారు చంద్రబాబు. తమ సర్కారు పోలీసులకు 2,812 కొత్త వాహనాల కోసం రూ.280 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. పోలీసు సంక్షేమం కోసం రూ.20 కోట్లను విడుదల చేశామన్నారు. పోలీసు అమరవీరులను స్మరించుకునేందుకు రాజధానిలో 5 ఎకరాల భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లను కూడా ఏర్పాటు చేసి పటిష్టపరుస్తామని వివరించారు చంద్రబాబు. ఎంతటి వారైనా సరే తప్పు చేయాలంటే భయపడేలా పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు.

## ఐటీలో 5 లక్షల ఉద్యోగాలే మా టార్గెట్

-మొదటిపేజీ తరువాయి

ఉంటారా అంటూ కూడా గతంలో కొందరు మాట్లాడారని గుర్తుచేశారు. గడచిన ఐదు నెలల్లో చాలా ఐటీ సంస్థలతో సమావేశాలు నిర్వహించామని తెలిపారు.

**విశాఖలో టీసీఎస్ క్యాంపస్..**

"మూడు నెలల్లో టీసీఎస్ సంస్థ విశాఖలో క్యాంపస్ ఏర్పాటు చేస్తుంది. విశాఖపట్నంలో ఐటీ ఎకో సిస్టం ఏర్పాటు కోసం ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నాం. డేటా సెంటర్లు హైదరాబాద్, ముంబై, చెన్నైలో మాత్రమే ఉన్నాయి. డేటా సెంటర్లపై 300 బిలియన్ డాలర్లు వ్యయం చేస్తున్నారు. టీడీపీ తెచ్చిన డేటా సెంటర్ పాలసీ ప్రకారం అవి వస్తే విశాఖ ప్రపంచ డేటా సెంటర్ అయి ఉండేది. ఐటీ కంపెనీలు రావాలంటే సామాజిక మౌలిక సదుపాయాలు కూడా ఉండాలి. అందుకే భోగాపురం లాంటి అంతర్జాతీయ విమానాశ్రయం వేగంగా నిర్మిస్తున్నాం.అలాగే వేలాది హెూటళ్లు కూడా ఏర్పాటు కావాల్సి ఉంటుంది. అందుకే టూరిజం పాలసీ కూడా రూపొందించాం, పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హెూదా కల్పించాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. విశాఖపట్నంకు గ్రేడే ఆఫీసు స్పేస్ , నివాస స్థలాలు కూడా ఉండాలి. అందుకే రియల్ ఎస్టేట్ కంపెనీలతోనూ చర్చిస్తున్నాం.పెండింగ్ ఇన్సెంటివ్‌లు చెల్లించేందుకు బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించాం. శాసనసభ సమావేశాలు ముగిసిన అనంతరం ఐటీ కంపెనీలకు ప్రోత్సాహకాలు అందిస్తాం.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దృష్టి పెట్టాలని టీసీఎస్ చంద్రశేఖరన్ చెప్పారు. కంప్రెస్డ్ బయో గ్యాస్ యూనిట్లపై రిలయన్స్‌కు అభినందనలు తెలియచేస్తే వారు ఏపీలో 700 యూనిట్లు పెడతామని హామీ ఇచ్చారు" అని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.

**త్వరలోనే ఐటీ పాలసీ..**

"ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఉన్న ఐటీ కంపెనీలను కూడా ఏపీకి ఆహ్వానించటంలో శాసనసభ్యులు కూడా సహకరించాలి. కంపెనీలు ఏపీకి తేవటంలోనా ఒక్కడి వల్లే సాధ్యం కాదు అందరూ సహకరించాలి. ఏపీలో 5 లక్షల ఉద్యోగాలు కల్పించటమే మా ప్రభుత్వ లక్ష్యం. టైర్ 2,3 సిటీస్‌లో కూడా ఐటీ స్పేస్ రావాల్సి ఉంది. అందుకే ద్వితీయశ్రేణి నగరాల్లో కూడా కో వర్కింగ్ స్పేస్‌ను కల్పించేలా కార్యాచరణ చేపట్టాం. త్వరలోనే ఐటీ పాలసీ కూడా తీసుకువస్తున్నాం. రాష్ట్రంలో శ్రీకాకుళం నుంచి కూడా వర్క్ ఫ్రమ్ హెూమ్ ద్వారా ఐటీ నిపుణులు పనిచేస్తున్నారు. అదానీతో పాటు కొన్ని కంపెనీలు విశాఖపట్నంకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి. డేటా సెంటర్‌లకు సంబంధించిన ఓ జాతీయ స్థాయి ఫ్రేమ్ వర్క్ రూపకల్పన జరుగుతోంది. వచ్చే మూడు నెలల్లో విశాఖలోని ఐటీ హిల్స్‌పై డేటా సెంటర్లు వస్తాయి. నిక్సీ సంస్థతో మాట్లాడుతున్నాం, సింగపూర్ నుంచి సీ ల్యాండింగ్ ఇంటర్నెట్ కేబుల్ తీసుకువచ్చేలా ప్రయత్నం చేస్తున్నాం" అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## తిరుమల కాటేజీలకు పేర్లు మార్పు..

-మొదటిపేజీ తరువాయి



రూపొందిస్తున్నామని ఈవో తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక విజన్ డాక్యుమెంట్ తయారుచేసి, అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. తిరుమలను పక్కా ప్రణాళికతో మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వివరించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హిందూ ధార్మిక కేంద్రమైన తిరుమలను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా డిజైన్లు రూపొందించాలన్నారు. ఇందుకోసం విజన్ డాక్యుమెంట్ తక్షణావసరం అని, టీటీడీకి అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ టౌన్ ప్లానింగ్ వింగ్‌ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

తిరుమలలో పాదచారులకు అనుకూలంగా ఫుట్‌పాత్‌లను మార్చడంతోపాటు ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు అవసరమైన నిర్మాణాలు, స్మార్ట్ పార్కింగ్ సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. కొన్ని పాత కాటేజీలతో పాటు బాలాజీ ఆర్టీసీ బస్టాండ్‌ను కూడా కొత్తగా నిర్మాణం చేయాల్సి ఉందన్నారు.

రాబోయే 25 సంవత్సరాల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని డాక్యుమెంటును రూపొందించి మౌళిక సదుపాయాలు కల్పించాలనే ఆలోచన ఉందన్నారు. ఇందుకు టౌన్ ప్లానింగ్ లో నిపుణులైన రిటైర్డ్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌ను సలహాదారుగా నియమించామన్నారు. తిరుమలలో పేరుకుపోయిన వ్యర్థాలను కూడా వచ్చే రెండు, మూడు నెలల్లో తొలగిస్తామని ఈవో తెలిపారు.

తిరుమలలో పాదచారులకు సౌకర్యంగా ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు స్మార్ట్ పార్కింగ్ సదుపాయాలు అందుబాటులోకి తెచ్చే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పాత కాటేజీల పునర్నిర్మాణం, బాలాజీ ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ కూడా ప్రాధాన్యతా అంశాలుగా ఉన్నాయని వెల్లడించారు. రాబోయే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాలను రూపొందించేందుకు విశ్లేషణాత్మకమైన డాక్యుమెంట్‌ను సిద్ధం చేస్తామన్నారు. టౌన్ ప్లానింగ్ నిపుణుడైన ఒక రిటైర్డ్ అధికారిని సలహాదారుగా నియమించినట్లు చెప్పారు. తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు కాటేజీలకు ప్రత్యేకంగా 150 పేర్లు పెట్టినట్లు తెలిపారు. కాటేజీ దాతలు తమకు నచ్చిన పేర్లను ఎంపిక చేసుకునేలా టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుందని వివరించారు. తిరుమలలో పేరుకుపోయిన వ్యర్థాలను వచ్చే రెండు, మూడు నెలల్లో పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. తిరుమల ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో నిండిన ప్రదేశంగా నిలవడమే టీటీడీ ప్రధాన లక్ష్యమని ఈవో స్పష్టం చేశారు. "తిరుమలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసి మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే మా ప్రధాన కర్తవ్యం" అని ఈవో శ్యామలరావు తెలిపారు.

## జగన్ మెడకు అదానీ స్కామ్

# అమెరికా కోర్టు ఆరోపణ

-మొదటిపేజీ తరువాయి

కుంభకోణంలో జగన్ సర్కారు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. వేర్వేరు రాష్ట్రాల ప్రభుత్వాధినేతలకు రూ.2029 కోట్ల లంచాలు ఇచినట్లు అదానీ గ్రూప్? ఆరోపణలు ఎదుర్కొంటోంది. అందులో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, జమ్మూకశ్మీర్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలున్నాయి. 2019-24 మధ్య అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాధినేతకు రూ.1750 కోట్లు, మిగతా రాష్ట్రాల్లో ఒప్పందాలకు రూ.279 కోట్లు లంచం ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. 2021లో అదానీ వ్యక్తిగతంగా జగన్‌తో భేటీ అయ్యారు. జగన్‌తో అదానీ భేటీ తర్వాత డీల్ కుదిరినట్లు బ్రూక్లిన్ కోర్టులో అభియోగాలు ఉన్నాయి.

అదానీ స్కామ్‌లో జగన్ సర్కారు పేరు : సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెకీ)తో జరిగిన ఒప్పందం స్కామ్‌లో జగన్ సర్కారు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో కొందరు అధికారులు 228 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.1750కోట్లు) లంచాలను పుచ్చుకున్నట్లు బ్రూక్లిన్ కోర్టులో చేసిన ఆరోపణల్లో ఉంది. ఈ స్కామ్ మొత్తం 2019-24 మధ్య చోటు చేసుకోగా ఆ సమయంలో జగన్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అభియోగాల ప్రకారం 2021లో గౌతమ్ అదానీ వ్యక్తిగతంగా నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో భేటీ అయ్యారు. నాడు విద్యుత్తు సరఫరా ఒప్పందంపై చర్చలు జరిగాయి. అదే సమయంలో 7,000 మెగావాట్‌ల కొనుగోలు డీల్ కుదరడానికి 'అవసరమైన ప్రతిపాదనలు' ముందుకొచ్చినట్లు ఆరోపణల్లో పేర్కొన్నారు. 2019-24 మధ్య పని చేసిన ఓ అత్యున్నత స్థాయి వ్యక్తి హస్తం ఉన్నట్లు ఈ అభియోగాల్లో ప్రస్తావించారు.

**అదానీని వెంటనే అరెస్ట్ చేయాలి : రాహుల్ గాంధీ**

అదానీ గ్రూప్‌పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (%జీూజ%)తో విచారణ జరిపించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అదానీ, ప్రధాని నరేంద్రమోదీ బంధాన్ని బయటపెట్టాలని దుయ్యబట్టింది. దీనిపై స్పందించిన బీజేపీ ఈ విమర్శలను తిప్పికొట్టింది. "అమెరికా ప్రాసిక్యూటర్లు చేసిన నేరారోపణల ప్రకారం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%ూజుజ×%)కు 12 గిగావాట్ల విద్యుత్ సరఫరా చేసేందుకు భారత కంపెనీలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. అంటే రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలతో %ూజుజ×% ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలోకి వచ్చింది. అయితే, విద్యుత్ సరఫరా ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి రాష్ట్రాల కంపెనీలు కొనుగోలుకు ఆసక్తి చూపించలేదు. దీంతో అదానీ గ్రూప్ 2021 జులై నుంచి 2022 ఫిబ్రవరి మధ్య ఒడిశా, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు 265 మిలియన్ డాలర్లు ముట్టజెప్పింది. ఆ సమయంలో ఈ నాలుగు రాష్ట్రాల్లో బీజేపీయేతర ప్రభుత్వం ఉంది. ఆరోపణలు చేసే ముందు కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఈ లంచాలకు సమాధానం చెప్పాలి" అని బీజేపీ ఐటీ విభాగం అధ్యక్షుడు అమిత్ మాలవీయ దుయ్యబట్టారు.

కాగా భారత్‌లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకొనేందుకు గౌతమ్ అదానీ మరో ఏడుగురుతో కలిసి అధికారులకు లంచాలు ఆఫర్ చేసినట్లు అమెరికా ఎఫ్‌బీఐ ఆరోపిస్తోంది.

**టీటీడీ పరిపాలనా భవనంలో ఈవో ప్రెస్ మీట్**

తిరుమలలో పటిష్ట మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు ప్రత్యేక విజన్ డాక్యుమెంట్ తయారుచేస్తున్నామన్న శ్యామలరావు తిరుమలను పక్కా ప్రణాళికతో మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవో జె. శ్యామలరావు తెలిపారు. గురువారం సాయంత్రం తిరుపతిలోని పరిపాలన భవనం మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ధార్మిక కేంద్రం తిరుమలలో మరింత పటిష్ట మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఈవో తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక విజన్ డాక్యుమెంట్ తయారుచేసి, అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. తిరుమలలో పాదచారులకు సౌకర్యంగా ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు స్మార్ట్ పార్కింగ్ సదుపాయాలు అందుబాటులోకి తెచ్చే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పాత కాటేజీల పునర్నిర్మాణం, బాలాజీ ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ కూడా ప్రాధాన్యతా అంశాలుగా ఉన్నాయని వెల్లడించారు.




**ఆత్మహత్య చేసుకోబోయిన వృద్ధుడిని రక్షించిన పోలీసులు**

సిబ్బందిని అభినందించిన ఎస్పీ ఏఆర్ దామోదర్ 4


షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం


# కనిగిరిలో వైసీపీకి కష్టాలేనా?

## ఇన్‌ఛార్జిగా దద్దాల కొనసాగేనా?

### కనిగిరి వైపు మళ్లీ బుర్రా కన్ను
### నాన్ లోకల్‌కి నో అంటున్న స్థానిక నేతలు







(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 21)

కనిగిరిలో వైసీపీకి కష్టాలేనా? అన్న చర్చ జోరుగా సాగుతోంది. మొన్నటి దాకా కనిగిరి వైసీపీకి కంచుకోట. పార్టీకి క్యాడర్ ఉంది. కానీ నాయకత్వ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్థానికేతరుడికి అవకాశం ఇచ్చి పార్టీ తీవ్రంగా నష్టపోయేలా చేశారనే విమర్శలున్నాయి. ఎమ్మెల్యేగా బుర్రా ఎన్నికైన తర్వాతా వైసీపీ శ్రేణులు ఆయన పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కార్యకర్తల ఆశలు బుర్రా అడియాసలు చేశారు. రాజకీయాన్ని వ్యాపారం చేశారు. కనిగిరి అభివృద్ధి గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. సంపాదనే ధ్యేయంగా బుర్రా పని చేశారు. బుర్రా ఆర్థికంగా బలపడ్డారే కాని కనిగిరి వైసీపీని అదోగతి పాలు చేశారనే విమర్శలున్నాయి. సొంత పార్టీ నాయకుల పైనే కేసులు పెట్టించి కొత్త రాజకీయానికి తెరలేపారు. దాంతో విసుగుచెందిన వైసీపీ నాయకులు బుర్రా పై తిరుగుబాటు చేసి టిక్కెట్ రాకుండా చేశారు. జడ్పీటిసి సభ్యులుగా ఉన్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దింపారు. ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర అభివృద్ధి వైపు దృష్టి సారించి కనిగిరిలో మార్పు మొదలైంది అని నిరూపించారు. అమలుకు నోచుకోని శాశ్వత పనులకు శ్రీకారం చుట్టి కనిగిరి ప్రజల ప్రసంశలు పొందుతున్నారు. కానీ వైసీపీ క్యాడర్ గ్రూపులతో పాటు నాయకత్వ లోపంతో కొట్టుమిట్టాడుతుంది. ప్రస్తుత ఇన్‌ఛార్జి దద్దాల నియోజకవర్గంలో అప్పుడప్పుడు కనిపిస్తున్నారు.

**కనిగిరి వైపు మళ్ళీ బుర్రా కన్ను :** 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన మాజీ ఎమ్మెల్యే బుర్రా కార్యకర్తల ఆగ్రహానికి గురయ్యారు. దీంతో పార్టీ అధినేత జగన్ కనిగిరి టిక్కెట్ నిరాకరించారు. అసమ్మతి నేతలు బుర్రా పై ఫిర్యాదుల పరంపర కొనసాగించడంతో అధిష్టానం బుర్రాను పక్కన పెట్టింది. నెల్లూరు జిల్లా కందుకూరులో వైసీపీకి అభ్యర్థి దొరక్కపోవడంతో ఆఖరి నిమిషంలో కందుకూరు వైసీపీ అభ్యర్థిగా బుర్రాను ఖరారు చేశారు. రాజకీయ ఉద్దండుడు మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి ని కాదని బుర్రాకు టిక్కెట్ ఇవ్వడంతో కందుకూరు మహీధర్‌రెడ్డి అభిమానులు బుర్రాకు బుద్ధి చెప్పారు. కనిగిరిలో బుర్రా చేసిన రాజకీయ వ్యాపారాన్ని టీడీపీ శ్రేణులు ప్రచారం అస్త్రంగా వాడుకుని మంచి మెజార్టీని సాధించగలిగారు. కందుకూరులో తన పప్పులు ఉడకవని భావించిన బుర్రా తిరిగి కనిగిరి పై కన్నేశారు. పార్టీ అధినేత జగన్ ను ఒప్పించి ఎలాగైన కనిగిరి ఇన్‌ఛార్జిగా కొనసాగాలని బుర్రా ఆరాటపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత కనిగిరి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆర్థికంగా తట్టుకోలేడని బుర్రా అధిష్టానం కు విన్నవిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన జిల్లా వైసీపీ సమావేశానికి నెల్లూరు జిల్లా కందుకూరు ఇన్‌ఛార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ హాజరుకావడం కనిగిరిలో చర్చకు దారితీసింది. పార్టీ కార్యక్రమాలకు కందుకూరుకు వచ్చిన బుర్రా కనిగిరిలోనే మకాం వేస్తున్నారు. కనిగిరిలో మళ్ళీ పోటీ చేయాలని ఆయన పరితపిస్తున్నారనే ప్రచారం కనిగిరిలో జోరుగా సాగుతుంది.

**నాన్ లోకల్ నో అంటున్న నేతలు :** కనిగిరిలో నాన్‌లోకల్‌కు నో అని వైసీపీ నేతలు అంటున్నారు. జిల్లా జడ్పీటిసిల సంఘం అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డితో పాటు కనిగిరి, పీసీపల్లి జడ్పీటిసిలు కూడా బుర్రాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సైతం బుర్రాను వ్యతిరేకిస్తారు. బుర్రా కనిగిరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కనిగిరి నియోజకవర్గంలో పర్యటించేందుకు బుర్రా అప్పట్లో ససేమిరా అన్నారు. అప్పటి నుండి బూచేపల్లి బుర్రాను పూర్తిగా వ్యతిరేకించారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షులుగా ఉన్న బూచేపల్లి బుర్రా విషయంలో ప్రస్తుత నేతలకు మద్ధతుగా నిలిచే అవకాశాలున్నాయి. ఈ పరిస్థితుల్లో కనిగిరి ఇన్‌ఛార్జి పదవి బుర్రా దక్కించుకోవడం కష్టమనే చర్చ వైసీపీ శ్రేణుల్లో కూడా సాగుతోంది. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనే సత్తా ఉన్న నాయకుడు ఏరనే చర్చ కనిగిరిలో జోరుగా నడుస్తోంది. నాయకత్వ లోపంతో కనిగిరిలో వైసీపీకి కష్టాలు తప్పవనే చర్చ కనిగిరి నియోజకవర్గంలో ఊపందుకుంది.

## కలగానే మిగిలిన డబుల్ రోడ్డు ?

**మండల కేంద్రం నుంచి**
**నియోజకవర్గ కేంద్రానికి మెరుగుపడని రవాణా**
**పుల్లలచెరువు - యర్రగొండపాలెం**
**డబుల్ రోడ్డు నిర్మాణానికి మోక్షం ఎప్పుడో**
**సింగిల్ రోడ్డుతో ప్రయాణికుల ఇబ్బందులు**



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 21)

మండల కేంద్రం నుంచి నియోజకవర్గ కేంద్రానికి డబుల్ రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్న గత ప్రభుత్వం హామీ కార్యరూపం దాల్చకుండానే మిగిలిపోయింది. పుల్లలచెరువు నుంచి యర్రగొండపాలెంకు రాకపోకలు మెరుగు పరిచేందుకు డబుల్‌రోడ్లు ఏర్పాటు చేస్తామని గత పాలకులు చెప్పిన మాట మాటగానే మిగిలింది. దీంతో డబుల్ రోడ్ ఏర్పడి రాకపోకలు సౌకర్యవంతంగా అవుతాయని ఆశించిన ప్రజల ఆకాంక్ష సాకారం కావడం లేదు. ఈ రోడ్డుపై ఎన్నో ఏళ్లుగా ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు.తరచూ ఎమ్మెల్యేలు, నాయకులు ,అధికారులు ఇదే రోడ్డుపై వెళ్తున్నా మరమ్మతులు తప్ప, విస్తరణపై పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డుపై వాహనదారులు ఎక్కడోచోట ప్రమాదాలకు గురవుతూనే ఉన్నారు.

**ఏళ్ల తరబడి తప్పని కష్టాలు**

పుల్లలచెరువు-యర్రగొండపాలెం రోడ్డు మధ్యలో గోతులతో వాహన దారులు వాహనాలను తోలలేక ఇబ్బందులు పడుతున్నారు.సింగిల్ రోడ్డుతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. డబుల్ రోడ్డు విస్తరణ లేక రోడ్డు మరమతులకు హామీలకే పరిమితమైందని ప్రజలు అంటున్నారు.ఏళ్ల తరబడి గుంతలు ,సింగిల్ రోడ్డులో ప్రయాణం చేస్తూ కాలం గడుపుతున్నారు.ఒకే సారి రెండు బస్సులు,రెండు ఆటోలు ఎదురు పడితే పక్కకు తొలగలేని పరిస్థితి (తరువాయి 4లో...)

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వ కార్యక్రమాలు

**ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 21)

మత్స్యకారుల సంక్షేమంతో పాటు వారి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర పర్యటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమంతో పాటు వారి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ మత్స్య దినోత్సవం 2024 సందర్భంగా మత్స్యకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు (తరువాయి 4లో...)

## రూ.18వేల కోట్లు కాదు... రూ.20 వేల కోట్ల భారం మీ పాపమే

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 21)

మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కౌంటర్ ఇచ్చారు. బడ్జెట్ సమావేశాలకు రాకుండా డుమ్మా కొట్టి ప్రెస్ మీట్లు పెడుతున్నారని విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని ప్రెస్ మీట్లు పెట్టి పచ్చి అబద్దాలను అందంగా వల్లి వేయడంలో జగన్ రెడ్డి ఆరితేరారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. విద్యుత్ రంగం గురించి జగన్ రెడ్డి మాట్లాడడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, ప్రజల రక్తం తాగిన జగన్ మోహన్‌రెడ్డికి ట్రూ అప్ చార్జీల గురించి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. రూ.18 వేల కోట్ల భారాన్ని చంద్రబాబునాయుడు ప్రజల మీద మోపారని జగన్‌రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారని చెప్పారు. అదే విధంగా ప్రజల పై భారం మోపాలని రూ.20 వేల కోట్ల ట్రూ అప్ చార్జీల ప్రతిపాదనను ఏపీఈఆర్సీకి పంపిన ప్రజా ద్రోహి (తరువాయి 4లో...)

## కార్యకర్తల ప్రాణాలకు ముప్పుగా ఇన్‌చార్జి వ్యవహారం

**గూడూరి ఎరిక్షన్ బాబు మోసం**
**చేసాడంటూ టిడిపి కార్యకర్త ఆగ్రహం**
**ఎన్టీఆర్ విగ్రహానికి తాడుతో ఉరివేసుకుని**
**ఆత్మహత్య ప్రయత్నం**
**ప్రయతాన్ని అడ్డుకున్న స్థానికులు**
**మరలా లారీ కింద పడి చనిపోయేందుకు ప్రయత్నం**
**పోలీసుల అడ్డగింతతో సద్దుమణిగిన పరిస్థితి**



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 21)

పార్టీ కార్యకర్తలను ఆదుకుని వారికి అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ అని యావత్తు దేశం మొత్తం తెలుసు. కానీ ఆ పార్టీలో కష్టపడి పని చేసిన నిజమైన కార్యకర్తకు నేడు (తరువాయి 4లో...)



# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వ కార్యక్రమాలు








అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయుటకు రూ.392.45 కోట్లుతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు వలన ఈ ప్రాంత మత్స్యకార గ్రామాలు అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. చేపల ఉత్పత్తిలో మొత్తం దేశంలోనే 29.1 శాతం వాటాతో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, రాష్ట్రంలో ప్రకాశం జిల్లా ముందు ఉందన్నారు. ఇతర రాష్ట్రాలకు మత్స్యకారుల వలసలను నివారించేందుకు అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఒంగోలు నగరంలో మత్స్యకార భవనం నకు గతంలో 25 లక్షల రూపాయలు ఎంపి గ్రాంటు కింద ఇవ్వడం జరిగిందని, భవన నిర్మాణం చేపట్టనందున ఆ నిధులు అట్లే వున్నాయని, భవన నిర్మాణం చేపట్టితే ఆ నిధులను రెన్యువల్ చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని మత్స్యకారులందరికీ శుభాకాంక్షలు తెలుపారు. ఇటీవల విజయవాడలో వచ్చిన వరదల సమయంలో పిలిచిన వెంటనే 35 బొట్లతో, 75 మంది మత్స్యకారులు విజయవాడకు వెళ్లి వారం రోజుల పాటు వరద సహాయక చర్యల్లో పాల్గొనటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. తమిళనాడు రాష్ట్రం నుండి వస్తున్న సోనా బోట్ల సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. తుఫాన్, వరదల సమయంలో మత్స్యకారులను ఏవిధంగా ఆదుకోవాలన్న విషయంపై చర్చిండం జరుగుచున్నదన్నారు. స్వర్ణాంధ్రఏ2047 లక్షసాధనలో ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్ రంగాలను వృద్ధి ఇంజిన్లలో ఒకటిగా గుర్తించబడిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా, వారు ఆర్ధికంగా వృద్ధి చెందేలా జిల్లా యంత్రాంగం అన్నీ చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొత్తపట్నం, పాకాల బీచ్ లను అభివృద్ధి చేయడానికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మత్స్యకార కుటుంబాలు సద్వినియోగం చేసుకొని ఆర్ధికాభివృద్ధి సాధించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మత్స్యకారులకు సూచించారు. రాష్ట్ర పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ప్రపంచ జనాభాకు మత్స్య ఆహారాన్ని అందిస్తున్న మత్స్యకారుల అభివృద్ధికి, వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుచున్నదన్నారు. బీచ్ క్యారిడార్ కింద బీచ్ లను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర పర్యటకాభివృద్ధి సంస్థ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బీచ్‌ల అభివృద్ధి వలన ఆ ప్రాంత మత్స్యకార గ్రామాలు అభివృద్ధి చెందడం జరుగుతుందని తెలిపారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో రైతులు ఎ విధంగా నష్టపోతున్నారో, అదే విధంగా ఆక్వా రైతులు కూడా నష్టపోవడం జరుగుచున్నారని, వీరిని అన్నీ విధాల ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారికీ అవసరమైన బోట్లు, ఇంజన్లు, వలలు తదితర సామాగ్రి సబ్సిడీతో అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకారులు మాట్లాడుతూ మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు ప్రస్తావించారు. తొలుత జిల్లా మత్స్య శాఖాధికారి చంద్రశేఖర్‌రెడ్డి మత్స్యశాఖ తరపున మత్స్యకారుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను, మత్స్యకారులు తీసుకువచ్చిన పలు సమస్యలను వివరించారు. ఇటీవల విజయవాడలో వచ్చిన వరదల సమయంలో వరద సహాయక చర్యల్లో పాల్గొన్న పలువురు మత్స్యకారులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘాల ప్రతినిధులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకోబోయిన వృద్ధుడిని రక్షించిన పోలీసులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 21) జిల్లాలోని దర్శి నియోజకవర్గం కురిచేడు వద్ద గల ఎన్ఎస్పీ కెనాల్‌లో దూకి ఆత్మహత్య చేసుకోబోతున్న వృద్ధుడిని రక్షించి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించడంలో కీలక పాత్ర పోషించిన పోలీస్ సిబ్బందిని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. వివరాల్లోకి వెళితే కురిచేడుకు చెందిన వి బ్రహ్మారెడ్డి (69) కుటుంబ, ఆరోగ్య సమస్యల వలన మనస్తాపం చెంది ఈ నెల 11వ తేదీన మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో ఎన్ఎస్పీ కెనాల్ వద్దకు వెళ్లి దానిలోకి దూకి ఆత్మహత్యాయత్నం చేసుకోబోతున్న వృద్ధుడిని స్థానికులు చూసి కేకలు వేశారు. అది గమనించిన కురిచేడు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు విజయకుమార్, ప్రసన్న బాబు వెంటనే స్పందించి ఈతగాళ్ళను కాలువలోకి దింపి వృద్ధుడి ప్రాణాలను కాపాడారు. అనంతరం ఆ వ్యక్తికి ఆత్మహత్యలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ నిర్వహించి అతని యొక్క కుటుంబ సభ్యులకు అప్పగించారు. వెంటనే స్పందించి సదరు వ్యక్తి ప్రాణాలను కాపాడిన పోలీసు సిబ్బందికి వారి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ మంచి పనితీరు కనబర్చిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## కలగానే మిగిలిన డబుల్ రోడ్డు ?

అని ఇలాంటి సమయాల్లో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఈ సింగిల్ రోడ్డులో ప్రయాణం అంటేనే కష్టాలు తప్పవు అన్నట్లుగా అయ్యింది.

**తరాలు మారినా...రోడ్డు స్వరూపం మారదా?**

తరాలు మారినా దశాబ్దాలు గడిచిపోతున్నా.. ఈ రోడ్డు మాత్రం డబల్ రోడ్డు నిర్మాణానికి నోచుకోలేదు. ఎప్పుడో 20 సంవత్సరాల క్రితం అప్పటి టీడీపీ ప్రభుత్వంలో రోడ్డు నిర్మాణం చేపట్టారు. నాటి నుంచి నేటి వరకు మరమ్మతులు తప్ప కొత్త రోడ్డు నిర్మాణానికి నోచుకోకపోవడంతో ఈ రోడ్డు మీద ప్రయాణించాలంటే ప్రయాణికులు నరక యాతన అనుభవిస్తున్నారు. ద్విచక్ర వాహన దారులు ఎంత మంది ప్రమాదాలకు గురైయ్యారో లెక్కలేదు. ఇక ఆటోలు ప్రయాణికుల బాధలు అన్నిఇన్ని కావు. ఇరవై కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి నలపై అయిదు నిమిషాల సమయం పడుతోంది. అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు వేసిన రోడ్డు మరల ఇప్పుడు కూటమి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాకతో అయిన నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షణ్ బాబుతో అయినా ఇప్పుడూ ఈ రోడ్డు డబుల్ రోడ్డుగా మారుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు.తరాలు మారినా ఈ రోడ్డు స్వరూపం మాత్రం మారలేదని ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రోడ్డు డబుల్ రోడ్డుగా నిర్మాణం చేయాలని మండలం లోని ప్రజలు కోరుతున్నారు.

## కార్యకర్తల ప్రాణాలకు ముప్పుగా ఇన్‌చార్జి వ్యవహారం




ఈ వార్తను మొదటి పేజీలో ప్రచురించాలి. ఫొటో నెం. 103, 104, 105

గడ్డు పరిస్థితులు ఉన్నాయి. ఏకంగా ఇన్‌ఛార్జి వ్యవహారం ఓ కార్యకర్త ప్రాణాలను కోల్పోయేందుకు దోహదపడిందంటే టీడీపీలో కార్యకర్తల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మోసం చేశాడంటూ గురువారం పట్టణానికి చెందిన కార్యకర్త బొందలపాటి నాగేంద్ర ఆత్మహత్య ప్రయత్నం చేయడంతో ఇన్‌ఛార్జి తీరు బహిర్గతమైంది. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన టిడిపి కార్యకర్త బొందలపాటి నాగేంద్ర తనను టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నిలువునా మోసం చేశాడంటూ సోషల్ మీడియాలో వీడియో వదిలి ఆ పై ఎన్టీఆర్ విగ్రహానికి తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య ప్రయత్నం చేసాడు. నాగేంద్ర తనకు నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్యాయం చేసాడని ఆవేదనతో ఎన్టీఆర్ విగ్రహానికి ఉరివేసుకుంటుడగా స్థానికులు గమనించి కాపాడారు. వెంటనే జాతీయ రహదారి పై వస్తున్న లారీ కిందపడి మరల ఆత్మహత్య ప్రయత్నం చేయబోయాడు. విషయం తెలుసుకున్న యస్ఐ పి చౌడయ్య సంఘటనా స్థలానికి చేరుకుని నాగేంద్రను బయటికి తీసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాగేంద్ర బస్టాండులో గుంపులుగా చేరిన వారి ముందు తన ఆవేదన వెల్లడించాడు. తాను గత కొన్నేళ్ల నుంచి తెలుగుదేశంపార్టీ కార్యకర్తగా పార్టీకి సేవలందించానని, కాని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి 20 సంవత్సరాలు పార్టీకి పనిచేసిన వారిని కాదని, వైసిపి వారికి పోస్టులు అమ్ముకుంటున్నాడని ఆరోపించాడు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ కోసం పని చేసిన వారికి న్యాయం చేస్తానన్నాడని, కానీ ఎరిక్షన్ బాబు పోస్టులు అమ్ముకునేందుకు రాజకీయం చేస్తున్నాడని, నిజమైన కార్యకర్తలను దూరం పెడుతున్నాడని విమర్శించాడు. ఎక్కడో కనిగిరి నుండి వచ్చి ఇక్కడ అసలు కార్యకర్తలు ఎవరో చూడక పోస్టులు అమ్ముకుంటు మాలాంటి కార్యకర్తలకు ద్రోహం చేస్తే ఊరుకోనని, ఇక్కడి నుండి వెళ్ళిపోవాలని ఆగ్రహం వ్యక్తం చేసాడు. నేను చస్తే ఒక రోజుతో నా బాధ పోద్ది అంటు రోధించాడు. నాగేంద్ర భార్య చెన్నమ్మ మాట్లాడుతూ తన భర్త పార్టీ కోసం పనిచేసాడని, తన వంటి పై నగలను, బైకును అమ్మి పార్టీ కోసం ఖర్చు పెట్టాడని, ఇదేనా తన భర్తకు చేసిన న్యాయం అని, వైసిపి వాళ్ళకు పోస్టులు అమ్ముకుంటారా అంటు వాపోయింది. ఈ సంఘటన నడిరోడ్డుపై జరగడంతో ప్రజలు విభిన్న కథనాలు వెలిబుచ్చారు.

## రూ.18వేల కోట్లు కాదు... రూ.20 వేల కోట్ల భారం మీ పాపమే

జగన్ మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆ నాయకులు చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారి పీడిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తుంటే మద్దతు ఇవ్వాల్సింది పోయి ఆయన పై విమర్శలా? అని మండిపడ్డారు. ఐదేళ్ల కాలంలో ప్రెస్ మీట్లు అన్నీ ప్యాలెస్‌లో పెట్టి కాలం వెళ్లదీసిన జగన్‌రెడ్డికి ఏపీ ప్రజలు ప్యాలెస్‌కే పరిమితం అయ్యేలా తీర్పు ఇచ్చారని చెప్పారు. ఇకనైనా ప్రజా సమస్యలపై అసెంబ్లీ వేదికగా పోరాడాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు.

## ఎస్పీని కలిసిన డీఎస్పీ వై మాధవ రెడ్డి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 21) సాధారణ బదిలీలలో భాగంగా ఒంగోలు పోలీసు శిక్షణా కళాశాలకు డీఎస్పీ వై మాధవరెడ్డి బదిలీ అయ్యారు. ఈ నెల 21వ తేదీన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## పొదిలి 3వ వార్డులో టీడీపీ సభ్యత్వ నమోదు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 21) మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం పొదిలి 3వ వార్డు 218 బూత్ నందు టీడీపీ సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అదేక్షులు షేక్ రసూల్ మహమ్మద్, నియోజకవర్గం బీసీ సాధికార అధ్యక్షులు డాక్టర్ కే ఎల్ నారాయణ, బూత్ కన్వీనర్ అంకిత మోహన్ రావు,టీడీపీ నాయకులు నిలకంఠం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంతో ప్రయాణించవద్దు

ఎస్ఐ పి చౌడయ్య




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 21) అతివేగంతో ప్రయాణించవద్దు, అతి వేగంతో ప్రయాణించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఎస్ఐ పి చౌడయ్య అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో గురువారం మాట్లాడితూ ప్రతి సంవత్సరం సరాసరిన 92,500 మంది రోడ్డు ప్రమాదాల కు మృతి చెందుతున్నారు అన్నారు.. ప్రయాణీకులు కూడా త్వరగా వెళ్లాలని ఉద్దేశంతో అధికలోడుతో ఉన్న ఆటోలలో ప్రయాణించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. తల్లిదండ్రులు సైతం చిన్నారులను కిక్కిరిసిన ఆటోలలో పంపకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 12 ఏళ్లు పైబడిన పిల్లలు ముగ్గురు 12 ఏళ్ల లోపు చిన్నారులు ఐదు మంది మాత్రమే ప్రయాణించాలన్నారు. మోటార్ వాహనాలు చట్టం ప్రకారం డ్రైవర్ సీటులో ఇతర ప్రయాణికులు ఎవరు కూర్చోకూడదని సూచించారు.ఆటో డ్రైవర్లు కూడా నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సెల్ ఫోన్లతో మాట్లాడుతూ అధిక శబ్దంతో పాటలు వింటూ ప్రయాణించవద్దని హెచ్చరికలు జారీ చేశారు.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ఎస్ఐ నాగమల్లేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, నవంబర్ 21) డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు. టంగుటూరు బస్టాండ్ సెంటర్లో గురువారం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి తప్పనిసరిగా ఉండాలని, అలా లేని ఆటోలపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని, కేసుల నమోదు చేయడమే కాకుండా ఆటోలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామని హెచ్చరించారు.

# రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తాం






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 21)

రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తాం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు అన్నారు. గురువారం స్థానిక ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నెల్లూరు జోన్ చైర్మన్‌గా సన్నపరెడ్డి సురేష్ రెడ్డి ప్రమాణ స్వీకారము చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఆదనపు బస్సు సౌకర్యాలను కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో బస్సు చార్జీలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ సంస్థ 7వేల ఉద్యోగాలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థ నెల్లూరు జోన్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జోన్‌లో ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసుకొని అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో నెల్లూరు జోన్ ను ప్రగతి పథంలో నడిపిస్తామన్నారు. నెల్లూరు జోన్ లో ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఆయన చెప్పారు. ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు జోన్ ప్రస్తుతం లాభాల బాటలో ఉందని ఈ సందర్భంగా ఆయన అధికారులను అభినందించారు. నెల్లూరు జోన్ నుండి మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని అని చెప్పారు. ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు జోన్ కు అవసరమైన నిధులను ప్రభుత్వం నుండి మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఏ.పి.ఎస్.ఆర్.టి.సి నెల్లూరు జోన్‌ను అభివృద్ధి పథంలో నడిపించి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో 4 సూపర్ లగ్జరీ బస్సులను ఒక ఎక్స్‌ప్రెస్ బస్‌ను రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ ప్రారంభించారు.

నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, వంశీ రెడ్డి, సన్నపరెడ్డి దయాకర్ రెడ్డి , ఉండపల్లి భరత్ కుమార్ యాదవ్, కర్నాటి ఆంజనేయ రెడ్డి, నాగరాజారెడ్డి హిందూపూర్ శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున యాదవ్ వాకాటి నారాయణ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, గంగినేని కృష్ణయ్య, రాజేశ్వరమ్మ, గోలి మధుసూదన్ రెడ్డి , నెల్లూరు జోన్ ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ మురళి బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి మండపం గంగమ్మ జాతర కమిటీ చైర్మన్‌గా కాసరం రమేష్ ఏకగ్రీవ ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, నవంబర్ 21)

ఏడు గంగమ్మల జాతర లో భాగంగా పెళ్లి మండపం గంగమ్మ కమిటీ చైర్మన్‌గా కాసరం రమేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మర్యాదపూర్వకంగా గంగమ్మ జాతర కమిటీ సభ్యులు శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కలంకారి వస్త్రంతో, గంగమ్మ ప్రతిమతో సన్మానించడం జరిగింది. అనంతరం బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో అద్భుతంగా జరుగుతున్న వేడుకల్లో గంగమ్మ జాతర ఒకటి అని ,రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈ జాతరకు ప్రత్యేక స్థానం ఉంది అని ఈ జాతర కోసం రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు విచ్చేస్తూ అమ్మవారి కృపకు పాత్రులు అవుతారని,ఈ కొత్త కమిటీలు గతంలో జరిగిన జాతర్ల కన్నా భిన్నంగా వినూత్నంగా భక్తుల మన్ననలు పొందే విధంగా ఉండాలని అదేవిధంగా భక్తులకు మెరుగైన సదుపాయాలు కమిటీ సభ్యులు చేయాలని నూతనంగా ఏర్పడినటువంటి కొత్త కమిటీని సన్మానించారు. కోశాధికారిగా విజయకుమార్, ఉపాధ్యక్షులుగా ధనుష్ కొండిశెట్టి పెంచలయ్య. ప్రధాన కార్యదర్శిగా పాల్వాయి హేమంత్, సూరా పవన్ కుమార్, ప్రచార కార్యదర్శిగా గిరిధర్ సాయి, కార్యదర్శిగా పుంగత్తూరు మల్లీ ఆచారి, అశోక్ జెట్టి, తోటపలని, లాలాపేట దొరబాబు, ఇత్తడి మహేష్, ఉపకోశాధికారిగా భరత్, మీడియా ఇన్చార్జిగా తన్నీరు శేషవర్ధన్, పిఆర్ఓ గా కోరా రాకేష్, కార్యవర్గ సభ్యులుగా కటికం మహేష్, మొద్దు రాజేష్, పి రాజేష్, ప్రసాద్, కె శివశంకర్, వేలూరు విగ్నేష్, బద్రీనాథ్, జి బాలు లను ఎన్నుకున్నారు.

## హైకోర్టు జస్టిస్ డాక్టర్ విఆర్‌కె కృపా సాగర్‌కు స్వాగతం పలికిన తహసీల్దార్ ఎస్‌వి నరసింహారావు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, నవంబర్ 21)

శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ డాక్టర్ వి ఆర్ కె కృపా సాగర్ కుటుంబ సమేతముగా దర్శించుకొన్నారు. వారిని సహాయ కమీషనరు మరియు కార్యనిర్వాహణాధికారి బి ప్రసన్నలక్ష్మీ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అనంతరం వేద పండితులచే అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంరతం వేదపండితులచే ఆశీర్వచనము చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఈ కిరణ్మయి సూళ్ళూరుపేట జడ్జి ఎస్ అనిల్ కుమార్, తహసీల్దార్ ఎస్‌వి నరసింహారావు, సీఐ మురళి క్రిష్ణ, ఎస్‌ఐ బ్రాహ్మణ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన భవన నిర్మాణానికి ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 21)

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పొదిలి వారు నిర్మించ తలపెట్టిన కార్యాలయం యొక్క శాశ్వత భవన నిర్మాణానికి సంస్థ చైర్మేన్ మువ్వల పార్థసారథి , కన్వీనర్ కల్లం సుబ్బారెడ్డి, డైరెక్టర్ తానికొండ వెంకట్రావు గురువారం చేసిన ప్రయత్నం అద్భుత ఫలితాన్ని ఇచ్చింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. మండలంలోని ఓబులక్కపల్లి వాస్తవ్యులు హైదరాబాద్‌లోని ప్రముఖ వ్యాపార సంస్థ ఏపీఆర్ గ్రూప్స్ అధినేత అవుల కృష్ణారెడ్డిని సంప్రదించి భవన నిర్మాణానికి విరాళాన్ని కోరేందుకు కలిశారు. వెంటనే స్పందించిన కృష్ణారెడ్డి వారి సోదరులు చంద్రశేఖర్‌రెడ్డి, జయరాంరెడ్డి, సంజీవరెడ్డి ఏకాభిప్రాయంతో మానవత సంస్థ చేస్తున్న కార్యక్రమాల గూర్చి ప్రతి రోజూ తాము మొదటినుండి చూస్తున్నామన్నారు. చాలా మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అభినందిస్తూ వారు కూడా సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే సదుద్దేశంతో నూతనంగా నిర్మించుకోబోయే శాశ్వత భవనం పై ఫ్లోర్ ఖర్చు మొత్తం తామే భరిస్తామని హామీ ఇచ్చారు. అంతే గాక సభ్యులకు సాదర స్వాగతం పలికి ఇంతగా సంస్థ పట్ల ఆదరాభిమానాలు చూపించి ఇంత పెద్ద విరాళం అందించి పొదిలి మానవత సంస్థ విలువ పెంపొందించినందుకు ఏపీఆర్ గ్రూప్స్ అధినేత అవుల కృష్ణారెడ్డికి వారి సోదరులకు పొదిలి మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ తరఫున వారికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## ప్రధానోపాధ్యాయుడు దాసరి గురుస్వామికి సైబర్ నేరగాళ్ళ వల



(షణ్ముఖ వెలుగు, కొమరోలు, నవంబర్ 21)

కొమరోలు మండలం అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి గురుస్వామికి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి దాసరి గురుస్వామి కదండి అని అడిగారు. అవును అని సమాధానం చెప్పగానే మీ యొక్క కేఏ 2424 నంబర్ గల టయోటా, మీ కారు నవంబర్ 19వ తేదీన బెంగళూరులో యాక్సిడెంట్ అయిందని కొంతమంది ప్రమాదానికి గురి అయ్యారు. కనుక ఈ కేసు బెంగళూరులోని అశోక్ నగర్ పోలీస్ స్టేషన్‌లో మీ పై కేసు నమోదు అయిందని తెలిపారు. దానికి సమాధానంగా ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ నాకు ఆ నంబర్ గల కారు లేదని చెప్పగా, అయితే మీ ఆధార్ మీ పాన్ కార్డుతో గుర్తుతెలియని వ్యక్తులు ఆ కారును మీ పేరు పై బాడుగకు రిజిస్టర్ చేశారని, ఆ కారు యాక్సిడెంట్ అయిందని మీరు రెండు గంటలలో అశోక్ నగర్ పోలీస్ స్టేషన్‌కు రావాలని తెలిపారు. మీరు ఆంధ్రాలో ఉన్నారు కాబట్టి బెంగళూరుకు రెండు గంటలలో రాలేరు కనుక మేము ఒక లింకు పంపిస్తాము. ఆ లింకులో మీ వివరాలన్నీ పూర్తి చేసి నేను ఆంధ్రాలో ఉన్నాను కనుక రెండు గంటల్లో రాలేనని రిప్లై పెట్టి రూ.20 వేలు ఫోన్ పే చేస్తే కేసును మాఫీ చేస్తామని సైబర్ నేరగాళు తెలిపారు. లేకపోతే మీ దగ్గరకు మా పోలీసులు వచ్చి మిమ్మల్ని అరెస్టు చేస్తారని తెలిపారు. దానికి సమాధానంగా ప్రధానోపాధ్యాయుల గురుస్వామి మాట్లాడుతూ నేను పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఎస్‌ఐతో మాట్లాడిన తర్వాత మీకు సమాధానం ఇస్తానని చెప్పగా సైబర్ నేరగాళ్లు తోకముడిచి ఫోన్ పెట్టేశారు. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి ఫేక్ ఫోన్ కాల్స్‌కు భయపడి సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దని ధైర్యంగా సమయస్ఫూర్తిగా ఇలాంటి సైబర్ నేరగాళ్ళను ఎదుర్కోవాలని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## మా సమస్యలను పరిష్కరించండి

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, నవంబర్ 21)



బుధవారం జరిగిన ఏఐటీయూసీ 108 అంబులెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో తిరుపతి జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులు డి సల్మాన్ రాజు , యమ్ దిలీప్ , రాష్ట్ర సభ్యులు నిర్ణయం మేరకు ఈరోజు విజయవాడ ఏఐటీయూసీ ఆఫీస్ నందు జరిగిన పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సమక్షంలో మా యూనియన్ సభ్యులు తీసుకున్న నిర్ణయాలను తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని మేము కోరుకుంటున్నాము. మేము తెలియచేయునది ఏమనగా ముఖ్యమైన విషయం 2005లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వ పెద్దలు 108 వ్యవస్థని నిర్వహించేటప్పుడు ఉద్యోగస్తులు అందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించడం జరిగింది అది 2020 వరకు కొనసాగడం జరిగింది. 2020లో గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో అరబిందో ప్రైవేట్ యాజమాన్యయం ఈ వ్యవస్థని తీసుకున్నప్పటినుంచి కొంతమంది యూనియన్ నాయకులు అండతో జూనియర్ ఎంప్లాయిస్ కి మోసం చేయాలని నిర్ణయంతో స్లాబులు విధానం నిర్వహించారు. ఈ స్లాబుల వలన జీతభత్యాలు ఇవ్వటంతో జూనియర్ ఎంప్లాయిస్ అందరూ నష్టపోవడం జరిగింది. ఈ రోజు ఏకతాటిగా రాష్ట్ర మొత్తం జూనియర్స్ ఎంప్లాయిస్ ఏకమై మేము ప్రభుత్వానికి ఎటువంటి నష్టం కలిగించకుండా మా విధులను నిర్యహిస్తాము మాకు సమాన పనికి సమాన వేతనం కావాలని మేము కోరుకుంటున్నామన్నారు. పై విషయాలు యాజమాన్యానికి , ప్రభుత్వానికి తెలిపారు. అలాగే కొంతమంది యూనియన్ నాయకులు చేస్తునటువంటి ఈనెల 25వ తేదీ నుంచి సమ్మెకు మా ఏఐటీయూసీ యూనియన్ జూనియర్ ఎంప్లాయిస్ తరఫున ఎవరు సహకరించడం లేదు అని తెలియపరుస్తున్నామన్నారు. మేము రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ ఉద్యోగస్తులం ఉన్నాము. ప్రభుత్వానికి గాని ప్రజలకు గాని ఎటువంటి నష్టం కలగకుండా మా విధులు మేము యధావిధిగా కొనసాగిస్తామని పత్రికా ముఖంగా ఈ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు అలాగే పెద్దలకు తెలియజేయడమైనది.

## టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 21)

ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ 36 డివిజన్ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం లక్ష రూపాయలు చెల్లించి తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి గోపు వీరాంజనేయులు చేతుల మీద శాశ్వత సభ్యత్వం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దాయనేని ధర్మ, డివిజన్ అధ్యక్షులు నల్లూరి ప్రదీప్, యర్రా సారథి, బెజవాడ బుజ్జి, బత్తినేని రమణారావు , గార్ల శ్రీనివాసరావు, బొడ్డపాటి వెంకట్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు. దీనిపై 36 డివిజన్ నాయకులు మండవ మురళీకృష్ణకి అభినందనలు తెలిపారు. అలానే ఒంగోలు నియోజకవర్గంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు అందరూ తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకోవాలని మండవ మురళీకృష్ణ తెలిపారు.

## 24న కార్తీకమాసం మహా రుద్రాభిషేకం, బ్రాహ్మణ వన సమారాధన సామూహిక, సత్యనారాయణ స్వామి వ్రతం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 21)




నెల్లూరు నగరంలోని స్థానిక నెల్లూరు జిల్లా జర్నలిస్టు భవనం నందు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి అధ్యక్షులు గుడ్లదొన వాసుదేవరావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసం మహా రుద్రాభిషేకం, బ్రాహ్మణ వన సమారాధన సామూహిక , సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి స్థానిక అష్టలక్ష్మి దేవస్థానం శ్రీకృష్ణ యోగ మందిరం కొండాయపాలెం గేట్ సుజాతమ్మ కాలనీ దర్గామిట్ట నెల్లూరు నందు కార్తీక దామోదర మహా రుద్రాభిషేకం 516 మంది బ్రాహ్మణ దంపతులచే సామూహిక రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతము, బ్రాహ్మణ వన సమారాధన జరుగుతుందని అధ్యక్షులు, గుడ్లదొన వాసుదేవరావు కార్యదర్శి ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్ పత్రిక ముఖంగా తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న బ్రాహ్మణ దంపతులకు మండపారాధన వస్త్రము, అన్నవరం స్వామివారి రూపు, స్వామివారి ప్రసాదము, అక్షతలు సంఘం వారు సమకూర్చగలరన్నారు. పూజా కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా విభాగ కార్యవర్గ సభ్యులు, జిల్లా అర్చక సమాఖ్య కార్యవర్గ సభ్యులు, జిల్లా యువజన విభాగ కార్యవర్గ సభ్యులు, జిల్లా అర్చక పురోహిత కార్యవర్గ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యులు మరియు జిల్లాలో ఉన్న యావన్మంది బ్రాహ్మణ బంధువులపై కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొను దంపతులు సాంప్రదాయ దుస్తులతో పూజకు విడి పుష్పములు, పంచ పాత్ర, ఉద్ధరిణి, హరివేణము , కలశము చెంబు తెచ్చుకోవాలన్నారు. వ్రతములో పాల్గొను దంపతులకు ఎలాంటి రుసుము లేదు. పూజా సామాగ్రి సంఘము వారు సమకూర్చేదరన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు వాసుదేవరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు కేవీఎల్ నారాయణ, కోశాధికారి దుద్దుకూరు రమేష్, మహిళ ప్రెసిడెంట్ నాగలక్ష్మి, ఇసుకపల్లి కామేశ్వరప్రసాద్ ప్రధాన కార్యదర్శి, సెక్రెటరీ సురభి.ఉమాదేవి, ప్రతిభారాణి,మహిళా అధ్యక్షురాలు ఐ.జయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో లా విద్యార్థిపై లైంగిక దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

## ఎస్ఎఫ్ఐ ఐద్వా ప్రకాశం జిల్లా కమిటీలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 21)**

విశాఖపట్నం లా చదువుతున్న విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ స్థానిక ఒంగోలులోని సాయిబాబా గుడి సెంటర్, ప్రకాశం పంతులు బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కార్యదర్శి బండి వీరాస్వామి అధ్యక్షత వహించగా..ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ.... నేడు రాష్ట్రంలో మహిళలకు, విద్యార్థులకు రక్షణ కరువైందని ఈ భద్రత వైఫలాలకు బాధ్యత రాష్ట్ర కూటమి ప్రభుత్వందేనని అన్నారు. కలకత్తా ట్రైనీ డాక్టర్ ఘటన మరువకముందే లా విద్యార్థిపై క్రూరమైన దాడి జరగడం అమానుషమన్నారు. విశాఖలో జరిగిన మూక దాడి పట్ల సభ్య సమాజం తల దించుకునేటట్లు ఉందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మధ్య రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న దాడులలో మహిళలు బలి పశువులుగా మారారని, దీని మీద టిడిపి, జనసేనా కూటమి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో మద్యం, గంజాయి ఎరులై పారుతోందని, విచ్చలవిడిగా రాష్ట్రంలో మత్తు పదార్థాలను చలామణి చేయడం వలన యువత, ప్రజానీకం బానిసై మహిళలపై పాశవిక, లైంగిక దాడులకు పాల్పడుతున్నారని వెంటనే వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేట్ , కార్పొరేట్ విధానాల వల్లనే మహిళలపై దాడులు జరుగుతున్నాయని, గత ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వం మహిళలకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పిస్తామన్నా మాటలు, ప్రకటనలు గాల్లో తేలుతున్నాయని విమర్శించారు. ఏదో ఒకచోట ప్రతిరోజు మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో మద్యాన్ని పూర్తిగా నిషేధించాలని, పోర్న్ వెబ్ సైట్లను రద్దు చేయాలని, పోక్సో చట్టం ద్వారా వెంటనే విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, జస్టిస్ వర్మ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు మాలతి, నాగుర్, ఆదిలక్ష్మి ,గోవిందమ్మ, పెద్ద గోవిందమ్మ, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్ పాల్గొన్నారు.




# అండర్ పాస్ బ్రిడ్జికి కృషి చేసిన ఎంపీ మాగుంటను సన్మానించిన డివిజన్ నాయకులు, ప్రజలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 21)**

16వ డివిజన్ అగ్రహారం గేటు వద్ద అండర్ పాస్ బ్రిడ్జికి ఆమోదం తెలిపేందుకు కృషి చేసిన ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు 16 డివిజన్ కార్పొరేటర్ నాగభూషణం, డివిజన్ అధ్యక్షుడు ఉంగరాల రవణయ్య, పార్టీ సీనియర్ నాయకులు గొల్లమూడి వెంకటేశ్వరరావు , ఏఎంసీ మాజీ డైరెక్టర్ మాదాసి చంద్ర, అల్లూరి హరి, కూనంశెట్టి చక్రవర్తి, దావూరి శ్రీనివాసరావు, శశి, ఏకాంబరం, సాయి , టీడీపీ కార్యకర్త చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### పొదిలి సిఐ వెంకటేశ్వర్లు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 21)**

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.వెంకటేశ్వర్లు చెప్పారు. గురువారం నాడు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఆయన సమావేశం జరిపారు. ఈ సందర్భంగా పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వివిధ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కలిగించారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాల బెడద ఎక్కువగా ఉందన్నారు. అందువల్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాల బారిన పడవద్దని ఆయన సూచించారు . అదేవిధంగా రోడ్డు నియమ నిబంధనలు, వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ ప్రాధాన్యత, భీమా, బాల్య వివాహాల పట్ల వాటిల్లే అనర్థాలు, మాదకద్రవ్యాల సేవనం వల్ల జరిగే నష్టాలు తదితర అంశాల గురించి సి ఐ వెంకటేశ్వర్లు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు . ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లుతో పాటు ఎస్ఐ వి వేమన, కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 21)**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ స్థలాలను ఆక్రమించి అక్రమ కట్టడాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ హెచ్చరించారు. పట్టణంలోని మూడవ వార్డు శంఖవరంలో ఆక్రమణలపై స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ గురువారం పర్యటించారు. ఆక్రమణలకు గురైన మున్సిపల్ స్థలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు శంఖవరంలో పర్యటించామని, ఆక్రమణల డ్రైనేజీ నీరు రోడ్లపై ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలగజేస్తుంది అన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. శుక్రవారం నుండి ఈ ప్రాంతంలో ఆక్రమణల తొలగింపుకు కమిషనర్ డానియల్ జోసెఫ్‌తో కలిసి చర్యలు చేపడతామని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి సువర్ణ కుమార్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ మున్సిపల్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# మానసిక వికలాంగుల మధ్య నెమలిపురి సురేష్ పుట్టినరోజు వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 21)**

త్రిపురాంతకం మండలం మిట్టపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెమలిపురి సురేష్ పుట్టినరోజు వేడుకలు గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని సన్ జోసేవాలయంలో ఆశ్రమం పొందుతున్న మానసిక వికలాంగుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి మానసిక వికలాంగులకు పంచిపెట్టారు. బియ్యం బస్తాతో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా నెమలిపురి సురేష్ మాట్లాడుతూ హంగు,ఆర్భాటాలతో ఎక్కువ మంది జన సమోహం మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకునే కంటే అనాధలుగా, అభాగ్యులుగా మిగిలిపోయిన మానసిక వికలాంగుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు మానసిక వికలాంగులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

# సైబర్ నేరాలు, గంజాయి, మాదక ద్రవ్యాలపై అవగాహన

**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 21)**



ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం పోలీసులు సైబర్ నేరాలు, మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలపై మైనర్ బాలురలకు వాహనాలు, గంజాయి, ఆల్కహాల్, బాల్యవివాహాలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీఐ కె. మల్లికార్జున రావు, ఎస్సై నరసింహారావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని మీరు ఎవరు కూడా చెడు వ్యసనాలకు బానిస అవకండి అని మీపై మీ తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో మీమీద ప్రేమతో కష్టపడి పనిచేసి మిమ్మల్ని చదివిస్తున్నారని మీరు ఎవరు కూడా గంజాయి, ఆల్కహాల్ లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అలాగే మైనర్ బాలురులు వాహనాలు తీసుకొని రోడ్లపై తిరగొద్దు అని రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ నరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థినులు ఒంటరిగా ప్రయాణం కాని ఒంటరిగా బయట తిరగడం కాని చేయకుండా జాగ్రత్తగా ఉండాలని, అలాగే బాల్యవివాహాలు నేరమని చట్ట వ్యతిరేక పనులు చేసిన వారికి కఠిన చర్యలు తప్పవని ఆకతాయిలపట్ల అప్రమత్తంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిసలు అయ్యి మీ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని అత్యాచారాలను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా చెత్త వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే మా దృష్టికి తీసుకొని రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబర్ 1న టి.కృష్ణ 38వ వర్ధంతి కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 21)**

సంచలన సినీ దర్శకులు ప్రజానాట్య మండలి నాయకుడు టి.కృష్ణ 38వ వర్ధంతి కార్యక్రమాలు డిసెంబర్ నెల 1వ తేది జరగనున్నాయి.అక్టోబర్ నెలలో జరగవలసిన టి.కృష్ణ 38వ వర్ధంతి కార్యక్రమాలు అనివార్య కారణాల వలన వాయిదా వేశారు. అయితే ఈ కార్యక్రమాలు డిసెంబర్ 1వ తేదీన ఒంగోలులోని సిపిఐ జిల్లా కార్యాలయం మల్లయ్య లింగం భవన్‌లో జరుగనుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి పాటల పోటీ నిర్వహణ అనంతరం మీటింగ్ బహుమతి ప్రదానం కార్యక్రమం జరుగును.ఆసక్తి ఉన్నవారు, గతంలో పేర్లు ఇచ్చిన వారు గమనించి 9490952736 నెంబర్ కి ఫోన్ చేసి మీ వివరాలు తెలపాలన్నారు.

# ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డిని సత్కరించిన బీజేపీ నేతలు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 21)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జోనల్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డిను, గురువారం రోజున నెల్లూరు జిల్లా ఆర్.టి.సి. కార్యాలయం నందు బీజేపీ సీనియర్ నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకుని సత్కరించారు. కార్యక్రమంలో సూళ్ళూరుపేట బీజేపీ సీనియర్ నాయకులు భైరి పార్థసారథి రెడ్డి, గండవరం సురేష్ రెడ్డి, రాచర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. వారు సురేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన భవిష్యత్తు బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించేందుకు పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు.

# నెల్లూరు నగరపాలక సంస్థ అనుమతి లేకుండా కట్టడాన్ని నిర్మించిన వారిపై చర్యలు తీసుకోండి




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 21)**

స్టోన్హౌస్ పేటలోని తడికల బజారు సెంటర్లో పునర్నిర్మాణం చేసిన సత్రాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ అనుమతులు లేకుండా అమ్మణమ్మ సత్రం కట్టడాన్ని నిర్మించిన కమిటీ వారిపై చర్యలు తీసుకోవాలని వి కార్తీక్ డిమాండ్ చేశారు. గురువారం నెల్లూరు ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని తడికలు బజార్ సెంటర్ వద్ద నిర్మానించిన అమ్మణమ్మ సత్రము అక్రమ నిర్మాణం అని 2022లోని సంవత్సరంలోనే కమిషనర్ , నెల్లూరు నగరపాలక సంస్థ వారు ఆ సత్రం కమిటీ వారికి నోటీసులు జారీ చేశారు. 2023లో కూడా ఆ కమిటీకి నోటీసులు జారీ చేసినప్పటికీని సంబంధిత అధికారులు ఇటీవల పి ఓ నోటీస్ , సీ ఓ నోటీస్ లు జారీ చేసినప్పటికీని ఈ అక్రమ నిర్మాణం పనులను అడ్డుగోలేదు. సదరు మునిసిపల్ అధికారులు చార్జిషీట్ నమోదు చేశామని చెబుతున్నారే గాని పలు పర్యాయములు ఆ కాపీని అడిగినా గాని ఇవ్వడం లేదు మరియు కమిటీ నంబర్ను కోర్టు వారి ముందు కూడా హాజరు పరచడం లేదు,ఈ నూతన కట్టడాన్ని సంబంధించిన భూ సర్వే రిపోర్ట్ , భూ స్వభావము బలహీనంగా ఉందని ఫైల్స్ వేయమని సంబంధిత అధికారులు తెలిపారు. అయినప్పటికీను ఎటువంటి చర్యలు లేవు ఇటీవల నాకు ఇచ్చిన ఎండార్స్మెంట్ లో స్ట్రక్చర్ల్ ఇంజనీర్ డిజైన్ల గురించి అడిగినప్పటికీ ఎల్ టి పి గురించి చెప్పడం జరిగింది. నేను అడిగిన లిఎల్ ఎస్ ఇలిముందస్తు ప్లాన్ అప్రూవల్ చేసుకోకుండానే ఎండార్స్మెంట్ లో ఎల్టిపిని ఎలా పొందుపరిచారు అని ఆయన ప్రశ్నించారు... ఇది పూర్తిగా అక్రమ నిర్మాణం అని తెలిసినా కూడా సంబంధిత మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోకుండా, సదరు కమిటీ వారికి అన్ని విధములుగా సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. నగరపాల సంస్థ , అధికారులు వెంటనే ఈ విషయం గురించి ఆలోచించి ఈ అక్రమ నిర్మాణం నేలమట్టానికి సహకరించి ప్రజలకు మంచి చేయాలని కోరుతున్నానని వారు తెలిపారు.

# సరస్వతి కాలేజ్‌లో సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 21)

సరస్వతి కాలేజ్ మంగమూరు రోడ్ నందు సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాంలో నిర్వహించారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలను విద్యార్థులకు వివరించారు. దీనిలో భాగంగా తాలూకా సి.ఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియాలో ఫోటోలు పోస్ట్ చేసే సమయంలో అవి ఎవరెవరు చూస్తారు ఏం చేయడానికి అవకాశం ఉంటుందో తెలుసుకోవాలని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి కూడా తెలుసుకొని జాగ్రత్తలు ఉండాలని సోషల్ మీడియా ఫ్రెండ్ రిక్వెస్టులు పంపే సమయంలోను, యాక్సెప్ట్ చేసే సమయంలోను వారి వారి గురించి పూర్తిగా తెలుసుకున్న తర్వాత మాత్రమే లేదా తెలిసిన వారిని మాత్రమే యాడ్ చేసుకోవాలని సలహా ఇచ్చారు. ఓటీపీ ప్రార్డులు, ఆన్లైన్ గేమ్లు గురించి సిఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# చెనికల వెంకటేశ్వరరావును పరామర్శించిన దారపనేని



(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 21)


కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఉప సర్పంచ్ చెనికల వెంకట స్వామి సోదరుడు చెనికల వెంకటేశ్వరరావు విజయవాడలోని రూపా ఆర్థోపెటిక్ కార్పొరేట్ హాస్పిటల్లో మోకాలు ఆపరేషన్ చేయించుకున్నారు. గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ హాస్పిటల్ కి వెళ్లి చెనికల వెంకటేశ్వరరావు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య చెనికల మాల కొండయ్య (పెద్దాయన) బొడ్డు రవి పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఏపీ ఫైబర్ నెట్ సేవలు త్వరగా ప్రారంభించాలి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 21)

విజయవాడలోని ఏపీ ఫైబర్ నెట్ రాష్ట్ర కార్యాలయంలో చైర్మన్ జీవీ రెడ్డిని మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇంచార్జి పీవి కృష్ణారావు కలిసి మార్కాపురం డివిజన్లో ఏపీ ఫైబర్ నెట్ సేవలు త్వరగా పనులు ప్రారంభించాల ని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారని, గతంలో మంత్రి లోకేష్ అన్ని పట్టణాలలో నెట్ సేవలను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఆ విషయాన్ని గుర్తు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు ఓబీసీ మార్చ నాయకులు కోటపాటి రాజా, శ్రీకాంత్, బీజేవైఎం నాయకులు సతీష్ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



# అసాంఘీక కార్యకలాపాల కట్టడిలో కృషి చేయాలి

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 21)

క్షేత్ర స్థాయిలో సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలు, గుడ్ , బ్యాడ్ టచ్ ,మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. ప్రజలకు, విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్థాలు, గుడ్, బ్యాడ్ టచ్, రోడ్డు ప్రమాదాలు, నివారణలపై జిల్లాలోని పోలీసు అధికారులు , గ్రామ, వార్డు మహిళా పోలీసులతో గురువారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ మాట్లాడుతూ మహిళా పోలీసులు "గుడ్ టచ్" మరియు "బ్యాడ్ టచ్" మధ్య తేడా తెలియజేయడం, అనుమానాస్పద వ్యక్తులు, వారి వ్యవహారశైలిని గుర్తించడం మరియు స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, వరకట్నం ,చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించాలన్నారు. మహిళలు, పిల్లలు నేరాలకు గురికాకుండా మనము ముందుగానే అవగాహన కల్పించడం మేలు అని తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌ను దుర్వినియోగం చేస్తూ సైబర్ నేరాలు ముఖ్యంగా ప్రజల అత్యాశ, భయాందోనలను ఆసరాగా చేసుకొని ఫేక్ ప్రొఫైల్ ఫ్రాడ్స్, ఆన్లైన్ గేమ్స్, కేవైసీ, ఫేక్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ-మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, బ్యాంకు, సిబిఐ, పోలీస్, ఈడి, కస్టమ్, ఏసీబీ, ఇతర శాఖల అధికారుల్లా వాయిస్, వీడియో కాల్ చేసి ముందుగానే సేకరించిన మీ వివరాలన్నీ చెప్పి భయపెట్టి చేసే మోసాలు, చీటీ పాటలు, జాబ్ ఫ్రాడ్స్ మరియు ఇతర నేరాలు గురించి మహిళా పోలీసులకు వివరించి ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ గురించి, రోడ్డు భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రయాణాల్లో పాటించాల్సిన మెళకువులు, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకోవడం కుటుంబాలపై పడే ప్రభావాలు, మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. వాహనదారులు వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఓవర్ స్పీడ్ వెళ్లరాదని, ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనదారులు వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలుంటాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు అందరు తప్పక పాటిస్తే



ప్రమాదాలను అరికట్టవచ్చని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక అనర్థాలు గురించి, కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యితే భవిష్యత్తుతో తలెత్తే సమస్యలు, విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు బానిసలైతే జీవితాలు ఎలా నాశనమవుతాయో, మాదక ద్రవ్యలకు దూరంగా ఉండే విధంగా మరియు ఎప్పుడు మంచి వాతావారణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని ఉజ్జ్వల భవిష్యత్ వైపు నడిచేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, వార్డు స్థాయిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలు గురించి, అసాంఘిక కార్యకాపాలకు సంబంధించిన సమాచారాన్ని ముందుగా సేకరించి సంబంధిత అధికారులకు తెలియపరచి నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) నాగేశ్వర రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ఐటీ కోర్ సీఐ వి. సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం మళ్ళీ రావాలని ప్రజలు కోరకుంటున్నారు

## కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త చిలక అనీల్ కుమార్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 21)

స్వాతంత్ర్యం సిద్దించినప్పటి నుండి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ అందాలనే ఆశయంతో పని చేసిన ఇందిరమ్మ రాజ్యం మళ్ళి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాణ నిలబడి హక్కుల సాధన కోసం పోరాడుతామని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ సభ్యులు చిలక అనిల్ కుమార్ అన్నారు.గురువారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రస్తుతం రాష్ట్రంలో తమ పార్టి అధినేత షర్మిళమ్మ కాంగ్రేసు పార్టి బలోపేతానికి కృషి చేస్తుందని, షర్మిళమ్మ ఆదేశాల మేరకు తాను కాంగ్రేసు పార్టి ఆవశ్యకతను,ప్రజలకు వివరించి క్షేత్ర స్ధాయి నుండి బూతు కమీటిలను ఏర్పాటు చేసి,దేశంలో,రాష్ట్రంలో కాంగ్రేసు పార్టి ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తామని అన్నారు.యర్రగోండపాలెం నియోజకవర్గంలో తిష్ఠ వేసిన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని,గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు ,వెలిగోండ ప్రాజెక్టు,తీగలేరు.కోటగట్ల చెరువు నిర్మాణాలను కూటమి ప్రభుత్వం పూర్తిచేసి రైతన్నలకు గుండెనిబ్బరం ఇవ్వాలని అన్నారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ తీరుపై అవినీతి ఆరోపణలు జోరుగా వినపడుతున్నాయని,ఈ పద్దతి సరి అయింది కాదని అన్నారు. రాష్ట్రంలో హద్దు అదుపు లేకుండా చిన్నారి మొదలు, వృద్దులపై కూడా అత్యాచారాలు,హత్యలపై కఠినమైన చర్యలు తప్పని సరని, తమ పార్టీ చీఫ్ షర్మిళమ్మ ,మహిళల రక్షణపై ప్రత్యేక చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. రాన్నున్న స్ధానిక సంస్ధల ఎన్నికల్లో కాంగ్రేసు జెండాను ఎగురవేసేందుకు సిద్దపడుతున్నామని, హస్తం గుర్తు ప్రజల మదిలో నిలిచి ఉందని, బలమైన కాంగ్రెసు కార్యకర్తలతో, సమన్వయ కార్యకర్తలతో గ్రామ స్ధాయి నుండి పార్టీని బలపరుస్తామని, అందరు శ్రమించక తప్పదని అన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో,కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ప్రధాన ప్రతిపక్షమని, యస్సి,యస్టి,బిసి,మైనార్టి,ఇతర వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. తమ పార్టీ చీఫ్ షర్మిళమ్మ త్వరలో రాష్టవ్యాప్తంగా పర్యటించి,ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను ఆలకించపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రువ్వల శ్రీను, చాట్ల అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలల పనివేళలు మార్చాలనే ఆలోచన ఉపసంహరించుకోవాలి

## ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 21)



ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉన్నత పాఠశాలల పనివేళలను మార్చాలనే ఆలోచన ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి విన్నవిస్తూ గురువారం శాసనమండలి సమావేశంలో ప్రస్తావించారు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. ఉన్నత పాఠశాలల పనివేళలను ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటలకు బదులుగా క్రొత్త ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పెంచుతూ నిర్ణయించి, అమలుకు ఉత్తర్వులు కూడా ఇవ్వడం జరిగింది. పాఠశాలల పని వేళలు ఇలా మార్చాలంటే విద్యార్థుల మానసిక స్థితి, అలానే సాయంత్రం 5 గంటల పైన సరైన రవాణా సౌకర్యం గురించి, బాలికలకు భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం గురించి, మహిళా ఉపాధ్యాయుల సమస్యల గురించి, ప్రధానంగా విద్యార్థి తరగతి గదిలో ఎంత సమయం శ్రద్ధగా అభ్యసన జరిపే అవకాశం ఉందన్న అంశాలను పరిశీలించాల్సి ఉంటుందన్నారు. దీనిపై విద్యావేత్తలు, మానసిక వేత్తలు, ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలతో పాటు వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న పని గంటలను పరిశీలించిన తరువాత మనము తీసుకున్న నిర్ణయం అంటే పాఠశాలల పనివేళలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అన్నది గ్రౌండ్ లెవెల్‌లో చాలా సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది. కావున ప్రస్తుతం అమలు అవుతున్న పాఠశాలల పని వేళలను మార్చకుండా యథాతథంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటలుగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పది రోజులలోపు పనివేళల మార్పు ఉత్తర్వులను ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వం సిద్ధపడుతుందన్నారు. దీనికంటే ముందుగా మేనిఫెస్టోలో తెలియచేసిన ప్రకారం ప్రభుత్వం నుంచి కనీసం 25% ఐఆర్‌ను, పీఎఫ్, ఏపీజీఎల్ఐ సరెండర్ లీవు బకాయిలను, డీఏ అరియర్స్, పీఆర్‌సీ అరియర్స్‌ను వెంటనే విడుదల చేసి ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.


# 8 కేజీల అతి పెద్ద గర్భాశయ కణితి తొలగింపు

## శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో విజయవంతం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 21)





శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు 8 కేజీల అతి పెద్ద గర్భాశయ కణితి తొలగించారు.వివరాలు.. ఒంగోలు గుంటూరు రోడ్డు లోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అతిపెద్ద గర్భాశయ కణితి తొలగించడం జరిగిందని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ సీనియర్ ఎముకలు, కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలిపారు. దర్శి ప్రాంతానికి చెందిన ఒక మహిళ గత కొంతకాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రముఖ సీనియర్ ప్రసూతి, గర్భకోశ , స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారిని సంప్రదించారు. డాక్టర్ శాంత కుమారి 8 నెలల గర్భవతి సైజులో ఉన్న ఆ మహిళ పొట్టను పరీక్షించగా అతిపెద్ద అండాశయ కణితి ఉందని నిర్ధారించుకొని వెంటనే ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. డాక్టర్ చాపల శాంత కుమారి వైద్య బృందం ఆపరేషన్ చేసి ఆ కణితిని విజయవంతంగా తొలగించి చూడగా ఆ కణితి 7 కేజీల బరువు ఉంది. ఆపరేషన్ తరువాత ఆ మహిళ త్వరగా కోలుకుని ఆరోగ్యం కుదుటపడి సురక్షితంగా డిశ్చార్జ్ చేయడం జరిగింది. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న బృందాన్ని డాక్టర్ చాపల వంశీ కృష్ణ , మహిళా బంధువులు అభినందించారు. అలాగే ప్రతి నెల మొదటి గురువారం అన్ని వైద్య విభాగాల నందు మల్టీ స్పెషాలిటీ వైద్యులచే ఉచితంగా వైద్య సేవలు అందించి గర్భిణీలకు స్కానింగ్, థైరాయిడ్, ఈసీజీ గుండె పరీక్ష, షుగర్ పరీక్షలు, హీమోగ్లోబిన్, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్ష, ఎముకల పటుత్వ పరీక్ష, పాదాల నరాల స్పర్శ పరీక్ష, యూరిక్ ఆసిడ్ పరీక్షలు ఉచితంగా చేయబడునని తెలిపారు. శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు గైనకాలజీ , ప్రసూతి విభాగం ,ఎముకలు మరియు కీళ్ల వైద్య విభాగం, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పల్మనాలజీ, పీడియాట్రిక్స్, ఇ ఎన్ టి , డెంటల్ , ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్, ఫిజియోథెరపీ వైద్య విభాగాలలో అత్యంత అనుభవం కలిగిన వైద్య నిపుణులచే వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

# దళితుల సాగును నష్టపరిచిన అగ్ర కులస్థులపై పోలీసులకు ఫిర్యాదు చేయాలి

## నీలం డిమాండ్

### చింతలపాలెం భూమి సమస్యను పరిష్కరిస్తా, ఫిర్యాదు చేస్తా

### దళిత నేత నీలం నాగేంద్రకు హామీ ఇచ్చిన తాళ్లూరు తహసీల్దార్



(షణ్ముఖ వెలుగు, తాళ్లూరు, నవంబర్ 21)

పది రోజుల్లో చింతలపాలెం ప్రభుత్వ భూములను పరిశీలించి, ఎస్సీ, ఎస్టీల సాగుకి ఆటంకం లేకుండా చూస్తానని, సమస్య పరిష్కారం కాకుంటే, ఎస్సీ ఎస్టీల పంటను ధ్వంసం చేసిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తహసిల్దార్ సంజీవరావు, దళిత నేత నీలం నాగేంద్రరావుకు తెలిపారు. గురువారం తాళ్లూరు వచ్చిన దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, స్థానిక ఎస్సీ, ఎస్టీలతో కలసి తహసిల్దార్ ను కలిశారు. చింతలపాలెం భూ సమస్యను పరిష్కరించాలని కోరారు. సాధారణంగా ప్రభుత్వ భూములను పేదలు ఆక్రమించుకుంటారని, తాళ్లూరులో అంతా రివర్స్ గా ఉందని నాగేంద్ర ఆశ్చర్య వ్యక్తం చేశారు. చింతలపాలెంలో సుమారు 50 ఎకరాల ప్రభుత్వ భూమిలో భూమి లేని నిరుపేద ఎస్సీ,ఎస్టీలు సుమారు 15 ఎకరాలు సాగు చేసుకుంటూ ఉంటే, సొంత భూములు ఉన్న అగ్రకులస్థులు ఎస్సీ ఎస్టీలను ప్రభుత్వ భూముల నుంచి వెళ్లగొట్టేందుకు



గత కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్నారన్నారు. 2021లో లేళ్ళ బ్రహ్మయ్య అనే వ్యక్తి ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీల పై దాడి జరిగిందని, తాను నిందితులపై ఎస్సీ ,ఎస్టీ కేసు నమోదు చేయించానన్నారు. మూడు సంవత్సరాల తర్వాత ఎడ్ల మల్లయ్య అనే వైసీపీ నాయకుడు ఈ భూముల్ని ఆక్రమించాలని ఎస్సీ ఎస్టీలు సాగు చేసిన పంటను ధ్వంసం చేశాడన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడికి తెగబడ్డాడన్నారు. ఈ ఘటనపై జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ పూర్వపు తహసిల్దార్ సింగయ్యతో మాట్లాడి, ప్రభుత్వ భూమిలో ఎవరెవరు సాగులో ఉన్నారు. సాగులో ఉన్నవారికి సొంత భూములు ఉన్నాయా లేదా? అనే వివరాలు తనకు అందజేయాలని, ఎస్సీ .ఎస్టీల సాగుకు ఆటంకం లేకుండా చూడాలని, ఎస్సీ. ఎస్టీలు సాగు చేసుకునేందుకు అవకాశం లేకపోతే, ప్రభుత్వ భూములనుంచి అందరినీ ఖాళీ చేయించాలని ఆదేశించారన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించిన ఘటనకు సంబంధించి కేవలం ఎస్సీ,ఎస్టీలు ఆక్రమించిన భూమి వద్దనే బోర్డు పెట్టడం సరికాదని, అన్ని ఆక్రమణల వద్ద బోర్డులు పెట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారన్నారు. తహసిల్దార్ సింగయ్య బదిలీపై వెళ్లిపోవటంతో, సమస్య పరిష్కారం కాలేదన్నారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు తాను చింతలపాలెం వెళ్లి ప్రభుత్వ భూములను పరిశీలిస్తానని తహసిల్దార్ సంజీవరావు నాగేంద్రకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూమి సాగు చేస్తున్న వ్యక్తుల వివరాలను రికార్డ్ చేస్తానని, భూమి లేని పేద ఎస్సీ ఎస్టీలు సాగు చేసుకునేందుకు ఆటంకం లేకుండా చూస్తానన్నారు. ఎస్సీ,ఎస్టీల సాగు సమస్య పరిష్కారం కాకుంటే, ప్రభుత్వ భూముల్ని ఆక్రమించి, ఎస్సీ,ఎస్టీల పంటను ధ్వంసం చేసిన వ్యక్తులపై రెవెన్యూ పోలీసు అధికారులకు లేఖ రాస్తానని తహసిల్దార్ సంజీవరావు దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావుకు హామీ ఇచ్చారు. తహసిల్దార్ సంజీవరావును కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్ష ,ప్రధాన ,కార్యదర్శులు దార అంజయ్య, కాకుమాను రవి, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గంటా సుబ్బారావు, అనపర్తి ఆదాం, జనుమాల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# బీసీ కాలనీకి వెళ్లేందుకు రోడ్డు సర్పంచ్ కదిరి భాస్కర్ హామీ



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, నవంబర్ 21)

మద్రిపూడి ఎస్సీ కాలనీ చర్చి దగ్గర నుండి బీసీ కాలనీకి వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్డు వేయించేందుకు సర్పంచ్ కదిరి భాస్కర్ హామీ ఇచ్చారు. మండల కేంద్రమైన మద్రిపూడి ఎస్సీ కాలనీ చర్చి దగ్గర నుండి బీసీ కాలనీ వైపు వెళ్లే రహదారిని ఫార్మేషన్ రోడ్డు వేయిస్తానని సర్పంచ్ కదిరి భాస్కర్ హామీ ఇచ్చారు. సర్పంచ్ భాస్కర్ ఎస్సీ కాలనీ గ్రామ పెద్దలు విన్నపం మేరకు గురువారం చర్చి దగ్గర గ్రామ పంచాయతీ అధి కారులు ఆధ్వర్యంలో జరిగిన పనులను సర్పంచ్ స్వయంగా పరిశీలిం చారు. క్రిస్మస్ పండుగ రానున్న తరుణంలో నూతనంగా ఫార్మేషన్ రోడ్డు నిర్మించాలని గ్రామ పెద్దలు కోరగా అందుకు సర్పంచ్ స్పందించి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సంప్రదించి, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుతో చర్చించి ప్రతిపాదన తయారు చేయించి ఫార్మేషన్ రోడ్డు వేసేందుకు సహకరిస్తానని గ్రామ పెద్దలకు సర్పంచ్ భాస్కర్ హామీ ఇవ్వడంతో గ్రామ పెద్దలు, సంఘస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, జిల్లా మాదిగ జర్నలిస్టు ఫోరమ్ అధ్యక్షులు, శాంతి ఆంధ్ర పత్రిక ఎడిటర్ గురిజాల బాబురావు మాదిగ, టిడిపి ఎస్సీ విభాగం నాయకులు కొంద్రు జాన్, గురిజాల కాటయ్య, ముంగరి చిన్నయ్య, తదితరులు ఉన్నారు.

# మీటర్ రీడర్స్ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి

## ఎంపీ మాగుంటకు మీటర్ రీడర్స్ వినతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 21)

రాంనగర్‌లోని మాగుంట కార్యాలయంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి మీటర్ రీడర్స్ సమస్యలపైన వినతి పత్రం ఇవ్వటం జరిగింది. గత 25 ఏళ్ల నుంచి విద్యుత్ డిపార్ట్మెంట్లో మీటర్ రీడింగ్ తీస్తూ విద్యుత్ సంస్థలో వెన్నెముకలా ఉంటూ పనిచేస్తూ ,విద్యుత్ డిపార్ట్మెంట్లో ఆదాయం తేవడంలో మీటర్ రీడర్స్ పాత్ర ఎంతో ఉంది. అటువంటి తరుణంలో స్మార్ట్ మీటర్లు రూపంలో ప్రమాదం పొంచి ఉంది. స్మార్ట్ మీటర్లు సిమ్ సిస్టం పెట్టడం వల్ల నెల నెల మరి రీడింగ్ తీయటం ఉండదు కాబట్టి మీటర్ రీడర్స్‌తో పని ఉండదు. మరి ఇన్నాళ్లు విద్యుత్ సంస్థని నమ్ముకొని పనిచేస్తున్న మీటర్ రీడర్స్ కుటుంబాలు రోడ్డున పడుతున్న వేళ రీడర్స్ ఆందోళన చెందుతూ మరి ఎంపీ కి వాళ్ల సమస్యల పైన వినతి పత్రం ఇస్తూ ఇన్నాళ్లు విద్యుత్ సంస్థని నమ్ముకొని పని చేసాము కాబట్టి విద్యుత్ డిపార్ట్మెంట్లో మమ్మల్ని తీసుకోవాలని షిఫ్ట్ ఆపరేటర్లుగా వాచ్ మాన్ గాను బ్రేక్ డౌన్ గ్యాంగ్ వారు గాని కొత్తగా ఆఫీసులో డిఈ ఆఫీసులో పడుతున్న వేళలో దాంట్లో కంప్యూటర్ ఆపరేటర్ గాను, అటెండర్‌గాను ఇలా డిపార్ట్మెంట్లో ఏదో విధంగా మమ్మల్ని తీసుకోవాలని కోరారు. ఆయన స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు కార్యక్రమంలో కుంచాల సిద్దయ్య, జిల్లా కార్యదర్శి శివ,నాగార్జున, ఒంగోల్ డివిజన్ అధ్యక్షుడు బి సిద్దయ్య, ఒంగోలు డివిజన్ కార్యదర్శి నాగార్జునరెడ్డి, విజయ్, దత్తు, శివప్రసాద్ పాల్గొన్నారు.

# కండక్టర్ సుభాషినిని పరామర్శించిన యాదవ జేఏసి వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 21)

ఇటీవల జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామంలో విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ కండక్టర్ సుభాషిణి యాదవ్ భౌతిక దాడికి గురైన సందర్భముగా గురువారం రోజున కందుకూరులోని సుభాషిని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు ఇంటికి వెళ్లి పరామర్శించారు. దాడికి గురై ఇంటి వద్ద రెస్ట్ తీసుకుంటున్న సుభాషిణి యాదవ్‌కు అండగా ఉంటామని శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. బాధితురాలు నిందితుడు జైలు నుండి బయటకు వస్తే తన ప్రాణానికి హాని ఉందని భయపడుతుందని, పోలీసు వారు సుభాషిని యాదవ్‌కు రక్షణ కల్పించాలని అన్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో యాదవులపై అనుమానస్పద మరణాలు మరియు భౌతిక దాడులు పెరిగిపోయాయని పోలీసు వారు నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా ఉండటమే దీనికి కారణమని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తపరిచారు. ముఖ్యంగా నెల రోజుల క్రితం పొన్నలూరు మండలం చెరుకూరు గ్రామానికి చెందిన యాదవ విద్యార్థిని, క్రీడాకారిణి పదో తరగతి చదువుతున్న విద్యార్థిని మరణిస్తే సొంత నియోజకవర్గంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని కుటుంబాన్ని మంత్రి బాల వీరాంజనేయ స్వామి పరామర్శించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా చీరాలలో పులి శ్రీనివాస్ యాదవ్ మరణిస్తే అది అనుమానస్పద మరణంగానే మిగిలిందని అలాగే చెరుకూరు విద్యార్థిని మరణము అనుమానాస్పదంగానే ఉన్నదని యాదవుల మరణాలన్నీ అనుమానాస్పదంగానే మిగిలిపోయాయని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇవి హత్యలు అంటుంటే పోలీసు వారు మాత్రం యాక్సిడెంట్‌గా చూపిస్తున్నారని, వీటన్నిటిపై పోలీసుల అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మరి ముఖ్యంగా మంత్రి సొంత నియోజకవర్గంలో యాదవ విద్యార్థిని, క్రీడాకారిణి మరణం పై మంత్రి విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించకపోవడాన్ని యాదవ జేఏసీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలసి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో యాదవుల మరణాలపై పోలీసు వారు వ్యవహరిస్తున్న తీరుపై , విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించకుండా ఉన్నటువంటి మంత్రివర్యులు బాల వీరాంజనేయ స్వామిపై ఫిర్యాదు చేస్తామని శ్రీనివాసులు తెలిపారు.

# కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో సైబర్ నేరాలు, సోషల్ మీడియా పై విద్యార్థులకు అవగాహన సదస్సు







(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 21)

సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో సైబర్ నేరాలు ,గంజాయి,డ్రగ్స్ దుర్వినియోగం ,మహిళలు బాలికలపై నేరాలు, మరియు రోడ్డు ప్రమాదాలు నివారణపై విద్యార్థులకు గురువారం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బీమ్లా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.అలాగే చేడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి మి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ బైకు నడిపేటప్పుడు హెల్మెంట్ ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం యస్ ఐ ఆర్ సుమన్ ,వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.రఘుపతి,ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పార్క్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

## - తక్షణమే తగిన మరమ్మతులు చేయాలి - సిపిఎం డిమాండ్


(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 21)

ఒంగోలు నగరంలోని రంగారాయుడు చెరువు వద్ద గల గాంధీ పార్కును సిపిఎం నగర నాయకత్వ బృందం పరిశీలించింది. బృందం నాయకులు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు పత్రికలకు తెలిపారు. చిన్న పిల్లలు ఆట వస్తువులు ఉన్న స్థలంలో గత నాలుగు సంవత్స రములుగా ఇసుక వేయనందున పిల్లలు పడి దెబ్బలు తగులు తున్నాయి, తక్షణమే ఇసుకను వేయాలి, ఊయలలు పార్కులో నాలుగు ఉన్నాయి వీటిలో మూడు పాడై రెండు సంవత్సరములైన నేటికీ కొత్తవి ఏర్పాటు చేయలేదు. వెంటనే కొత్త ఊయలలు ఏర్పాటు చేయాలి. జారుడు బండలు పగిలిపోయి మధ్యలో రంధ్రాలు ఏర్పడ్డాయి. వాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలి. పార్కులో ఇంకా ఆట వస్తువులు ఉన్నాయి, అవి కూడా విరిగిపోయి ఉన్నాయి. వాటిని కూడా రిపేరు చేయాలన్నారు. ప్రతి ఆదివారం ఎక్కువ సంఖ్యలో పిల్లలు,వారి తల్లి తండ్రులు, కుటుంబ సభ్యులు వస్తున్నారు. టాయిలెట్స్: పార్కులో రెండు టాయిలెట్లు ఉన్నాయి. టాయిలెట్లలో ఫ్లోరింగ్ పగిలిపోయి ఉన్నందున టాయిలెట్ వ్యర్థాలు బయటికి వచ్చి టాయిలెట్లను ఉపయోగించే వారికి ఇబ్బందిగా ఉందన్నారు. టాయిలెట్ల నుండి బయటకు వెళ్లే మురుగునీరు పైపులు పగిలిపోయినందున టాయిలెట్ వ్యర్థాలు బయటకు వచ్చి దుర్గంధం వెదజల్లుతుంది తక్షణమే టాయిలెట్ మరమ్మతులు చేయించాలన్నారు. ప్రహరీ గోడ: పార్క్ ఉత్తరం వైపున ప్రహరీ గోడ కూలిపోయింది. తాత్కాలికముగా బట్టలు కట్టారు కుక్కలు, పందులు, పశువులు పార్కులోనికి వచ్చి నష్టం చేస్తున్నాయి వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలన్నారు. వాకింగ్ ట్రాక్: పార్కులో వాకర్స్ నడిచే ట్రాక్ కుంగిపోయి ఉన్నది, సుమారు 15 చోట్ల గుంతలు ఏర్పడి వాకర్స్ నడవడానికి ఇబ్బంది పడుతున్నారు, వాకింగ్ ట్రాక్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. లైట్లు: పార్కులో లైట్లు సరిగా రిపేరు చేయడం లేదు వెంటనే రిపేరు చేయాలి. అవసరమైన చోట్ల కొత్త లైట్లు బిగించాలన్నారు. కార్మికులు: రెండున్నర ఎకరాల్లో నిర్మించిన ఈ పార్కులో ఐదు మంది కార్మికులు కావాలి ప్రస్తుతం ముగ్గురు కార్మికులు మాత్రమే పనిచేస్తున్నారు. కార్మికుల సంఖ్యను పెంచాలి. కార్మికులకు అవసరమైన పనిముట్లు, గడ్డి కోసే యంత్రం,ఆయిల్స్ ఇతర సామాగ్రిని సమకూర్చాలన్నారు. బోట్ క్లబ్: బోట్ క్లబ్ ప్రారంభించి అభివృద్ధి చేస్తామని పాలకులు రెండు బోట్లు పెట్టారు, అవి నిరుపయోగంగా ఉన్నాయి పనిచేయటం లేదు, ఆ బోట్లను తక్షణమే రిపేరు చేయించాలి వినియోగంలోనికి తీసుకురావాలి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి, నగరంలో సుందరీకరణ పేరుతో 100 కోట్ల కేటాయించింది. కేవలం రోడ్లు రంగులు వేయటమే కాకుండా పార్కుల అభివృద్ధి కూడా సుందరీకరణలో భాగమే నగరంలో 16 పార్కులు, 15 జిమ్ములలో లలో రిపేర్లు ఉన్నాయి, జిమ్ములలోని పరికరాలను మరమ్మత్తులు చేయించాలి పార్కులు, జిమ్ములను అభివృద్ధి చేసి వాటిని వినియోగ ములోనికి తీసుకు రావాలని సిపిఎం ఒంగోలు నగర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. పరిశీలనా బృందంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ రమేష్, తంబి శ్రీనివాసులు, నగర నాయకులు టి మహేష్, ఎస్.డి హుస్సేన్, దామా శ్రీనివాసులు ఉన్నారు.





# శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి సేవలో హైకోర్టు జస్టిస్ డాక్టర్ విఆర్‌కె కృపా సాగర్



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, నవంబర్ 21)

శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ డా.విఆర్ కె కృపా సాగర్ కుటుంబ సమేతముగా దర్శించుకొన్నారు. వారిని సహాయ కమీషనరు, కార్యనిర్వాహణాధికారి బి. ప్రసన్నలక్ష్మి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అనంతరం వేద పండితులచే శ్రీ అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులచే ఆశీర్వచనము చేయుట జరిగింది. ఈ కార్యక్రమములో ఆర్డీవో ఈ కిరణ్మయి, సూళ్ళూరుపేట జడ్జి ఎస్. అనిల్ కుమార్, తహసీల్దార్ ఎస్.వి నరసింహ రావు, సీఐ మురళి క్రిష్ణ, ఎస్ఐ బ్రాహ్మణ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com